



# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక







హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 231, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, ఆదివారం - 29 - సెప్టెంబర్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఉండాల్సిందే

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లో శాశ్వత సభ్యత్వం కోసం భారత్‌కు అంతర్జాతీయంగా మద్దతు పెరుగుతుంది.



ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లో శాశ్వత సభ్యత్వం కోసం భారత్‌కు అంతర్జాతీయంగా మద్దతు పెరుగుతుంది. మిగతా..2లో

## మరొక హిజ్బుల్లా కమాండర్‌ను చంపిన ఇజ్రాయెల్

లెబనాన్‌లో కాల్పులు విరమణ చేపట్టాలని అమెరికా పిలుపునిచ్చినప్పటికి వాటిని పట్టించుకోకుండా ఇజ్రాయెల్ లెబనాన్‌లోని ప్రధాన పట్టణాలపై దాడులు చేస్తూనే ఉంది.



లెబనాన్‌లో కాల్పులు విరమణ చేపట్టాలని అమెరికా పిలుపునిచ్చినప్పటికి వాటిని పట్టించుకోకుండా ఇజ్రాయెల్ లెబనాన్‌లోని ప్రధాన పట్టణాలపై దాడులు చేస్తూనే ఉంది. మిగతా..2లో

## ఇక మాటల్లేవ్... చేతలే

అమెరికా ప్రతిపాదించిన కాల్పుల విరమణను లెక్కచేయని వైనం

వారం రోజుల్లో నాలుగుసార్లు టార్గెటెడ్ దాడులు చేసినట్లు వెల్లడి



ఇజ్రాయెల్ భూభాగంపైన, ఇజ్రాయెల్ పౌరులపైన దాడులు చేస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ ఊరుకోబోమని మిగతా..2లో

## కేసీఆర్ పుణ్యమా అని మేమూ ఆ పని చేయాల్సి వస్తోంది



- గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలన తలచుకుంటే అమరుల ఆత్మలు ఘోషిస్తున్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు.
- ఏ ఆకాంక్షల కోసం స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామో ఆ కలలు గత ప్రభుత్వంలో నెరవేరలేదన్నారు.
- శుక్రవారం రవీంద్ర భారతిలో ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, తుమ్మలతో పాటు జూపల్లి పాల్గొన్నారు.

గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలన తలచుకుంటే అమరుల ఆత్మలు ఘోషిస్తున్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. ఏ ఆకాంక్షల కోసం స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామో ఆ కలలు గత ప్రభుత్వంలో నెరవేరలేదన్నారు.శుక్రవారం రవీంద్ర భారతిలో ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ మిగతా..2లో

# 30 రోజుల్లో డిజిటల్ హెల్త్‌కార్డులు


**భద్రకాళీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు సీఎంకి ఆహ్వానం**

రెనోవా కేన్సర్ సెంటర్ ప్రారంబోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

ఆ కార్డులో రోగి పూర్వ చికిత్సలు, వైద్య పరీక్షల సమాచారం

పేదలకు అతితక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

సమర్థుడైన వ్యక్తి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నారని కితాబు



హనుమకొండ భద్రకాళీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని సీఎం రేవంత్ రెడ్డికి మిగతా..2లో

## పేదల ఇండ్లు కూలగొడితే జైలుకెళ్లడం ఖాయం



- పార్టీలు అధికారంలో ఐదేళ్లు ఉండి పోతాయని.. అధికారులు మాత్రం 35 ఏళ్ల పాటు సర్వీసులో ఉంటారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కామెంట్ చేశారు.
- శుక్రవారం ఆయన కొత్తపేట, సత్యానగర్, ఫణిగిరి కాలనీ, జనప్రియ అపార్ట్‌మెంట్స్, తదితర ప్రాంతాల్లో పర్యటించి మూసీ సుందరీకరణ పేరిట ఇండ్లు కోల్పోతున్న వారితో సమావేశం అయ్యారు.
- ఉన్నతాధికారు ఆదేశాలు విని ప్రజలను, చట్టాలను పట్టించుకోకుండా పేదల ఇండ్లను కూలగొడితే జైలు పాలవ్వడం ఖాయమని అన్నారు.

పార్టీలు అధికారంలో ఐదేళ్లు ఉండి పోతాయని.. అధికారులు మాత్రం 35 ఏళ్ల పాటు సర్వీసులో ఉంటారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కామెంట్ చేశారు.శుక్రవారం ఆయన కొత్తపేట, సత్యానగర్, ఫణిగిరి కాలనీ, జనప్రియ అపార్ట్‌మెంట్స్, మిగతా..2లో

## మోదీ కాదు నన్ను ప్రధానిని చేస్తామన్నారు

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సంచలన కామెంట్స్ చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలు ముందు, తర్వాత తనను ప్రధాని అభ్యర్థిగా ముందుకు రావాలని ప్రతిపక్షాల నుంచి ప్రపోజల్స్ వచ్చినట్టు గడ్కరీ చెప్పారు.

ప్రతిపక్షాలు తనకు మద్దుతు ఇస్తామని చెప్పారని అన్నారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.



2లో

## ఢిల్లీలో వాయు కాలుష్యం.. కేంద్ర ప్యానెల్‌పై సుప్రీం మండిపాటు



ఢిల్లీ వాయు కాలుష్యం విషయంలో కేంద్ర గాలి నాణ్యత కమిటీపై సుప్రీంకోర్టు తీవ్రంగా మండపడింది.

దేశ రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యతను పర్యవేక్షించేందుకు, కాలుష్యాన్ని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది.

## జగన్ డిక్లరేషన్ సంగతి టీటీడీ చూసుకుంటుంది

- డిక్లరేషన్ ఇచ్చి శ్రీవారిని దర్శించుకోవాలంటున్న హిందూ సంఘాలు
- అన్యమతాల గురించి మాట్లాడొద్దని జనసైనికులకు పవన్ సూచన
- 'మతం మంటలు రేపాలని చూస్తున్నారు..' జగన్‌పై పవన్ సంచలన కామెంట్స్
- ప్రకాశ్‌రాజ్ నాకు మంచి మిత్రుడు.. ఆయన పోస్టును అర్థం చేసుకున్నా: పవన్ కల్యాణ్
- ఒకరిపై ఒకిరికి ఎంతో గౌరవం ఉందన్న పవన్ కల్యాణ్
- ఆయన పోస్టును తాను తప్పుగా అర్థం చేసుకోలేదన్న డిప్యూటీ సీఎం
- కాకపోతే 'ఢిల్లీలో మీ స్నేహితులు' అనకుండా ఉండాల్సిందన్న పవన్



ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరుమల పర్యటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన ఆరోపణలు చేశారు. తుని, కోనసీమ ఘటనలతో వైసీపీ కులాల చిచ్చు రగిలించడానికి ప్రయత్నిస్తోందని, ప్రజల్లో మతం మంటలు రేపాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మిగతా..2లో

## దసరాలోపు అందరికీ రుణమాఫీ చేయాలి

ఎగవేతల రేవంత్ రెడ్డిగా మారిపోయారు

రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్

కేసీఆర్ హయాంలో నాట్ల సమయంలోనే రైతుబంధు ఇచ్చామన్న మాజీ మంత్రి

ఇప్పుడు పంట కోతకు వచ్చినా ఇవ్వలేదని విమర్శ

రెండు పిల్లర్లు కూలితే ప్రాజెక్టే కూలిపోయినట్లుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం



దసరా పండుగలోపు అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వానికి డెడ్‌లైన్ విధించారు.ఇవాళ సిద్దిపేట జిల్లా నంగునూరులో రుణమాఫీ కోసం అన్నదాతలు చేపట్టిన దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన రైతులకు రుణమాఫీ జరిగేంత వరకు సీఎం రేవంత్‌రెడ్డిని నిద్రపోనివ్వబోమని కామెంట్ చేశారు. మిగతా..2లో

## డైవర్షన్ పాలిటిక్స్ కోసమే 'హైడ్రా'



- డబ్బు సంచులను కాంగ్రెస్ అధిష్టానానికి సమకూర్చడానికి,ఆరు గ్యారెంటీలపై నుంచి ప్రజల దృష్టిమరల్చడానికే రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను తెరపైకి తెచ్చిందని బీజేపీ ఎంపీ డీకే అరుణ విమర్శించారు.
- 'సామాన్యులను ఉన్నఫలంగా నిరాశ్రయులను చేయడం ఎంత వరకు న్యాయం.

హైదరాబాద్:డబ్బు సంచులను కాంగ్రెస్ అధిష్టానానికి సమకూర్చడానికి,ఆరు గ్యారెంటీలపై నుంచి ప్రజల దృష్టిమరల్చడానికే రాష్ట్ర ప్రభుత్వం మిగతా..2లో

## లక్షల నిర్మాణాలు మావి.. లక్షల కూల్చివేతలు మీవి

సిగ్గులేకుండా మాట్లడడంలో సిద్ధహస్తుడు.. కేటీఆర్ వ్యాఖ్యలకు టి కాంగ్రెస్ కౌంటర్

నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది.

మూసీ సుందరీకరణ , ప్రక్షాళన చేసేందుకు 'హైడ్రా' పథకం ప్రకారం ముందుకు వెళ్తోంది.

ఇప్పటి వరకు మూసీ పరివాహక ప్రాంతంలో 55 కి.మీ పరిధిలో మొత్తం 12వేల ఆక్రమణలను అధికారులు గుర్తించి వాటిని తొలగించే బాధ్యతను సర్కార్ 'హైడ్రా'కు అప్పగించింది.



హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. మూసీ సుందరీకరణ , ప్రక్షాళన చేసేందుకు 'హైడ్రా' పథకం ప్రకారం ముందుకు వెళ్తోంది.ఇప్పటి వరకు మూసీ పరివాహక ప్రాంతంలో 55 కి.మీ పరిధిలో మొత్తం 12వేల ఆక్రమణలను అధికారులు గుర్తించి వాటిని తొలగించే బాధ్యతను సర్కార్ 'హైడ్రా'కు అప్పగించింది. ఈ మేరకు గురువారం మూసీ ఆక్రమణలను గుర్తించేందుకు అధికారులు మొత్తం 25 బృందాలుగా ఏర్పడి కూల్చే ఇళ్లపై పోలీసుల సహకారంతో మార్కింగ్ కూడా చేశారు.అదేవిధంగా మూసీ నిర్వాసితలకు ప్రభుత్వం త్వరలోనే మిగతా..2లో

## కేసీఆర్ పుణ్యమా అని మేమూ ఆ పని చేయాల్సి వస్తోంది

జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, తుమ్మలతో పాటు జూపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ.. ఉద్యమంలో యువకులు పిట్టల్లా రాలిపోతుంటే కొండా లక్ష్మణ్ బాపూజీని స్ఫూర్తిగా తీసుకుని తన మంత్రి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ధర్మకర్తలా ఉండాల్సిన గత ముఖ్యమంత్రి కేసీఆర్.. కేవలం నా కుటుంబం, నా రాజ్యం అనేలా మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరిని పట్టించుకోకుండా వ్యవహరించారని విమర్శించారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సర్కార్ భూములను తాకట్టు పెట్టి వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వివిధ పద్ధతుల్లో లూటీ చేసిందని ఆరోపించారు. రైతు బంధు డబ్బుల కోసం అక్షయపాత్రలాంటి రింగ్ రోడ్డును అప్పనంగా అమ్మేసిన గత ప్రభుత్వం తాము గొప్ప పనులు చేశామని చెప్పుకుంటోందని దుయ్యబట్టారు.

కేసీఆర్ పుణ్యమా అని మేము అప్పులు చేయాల్సి వస్తోంది..

కేసీఆర్ పరిపాలన అంతా బాధ్యత రాహిత్యంతో మేడిపండు చందంగా సాగిందని జూపల్లి మండిపడ్డారు. తాము వచ్చాక ఐఐహెచ్ టీకి కొండా లక్ష్మణ్ బాపు పేరు పెట్టుకున్నామని, రైతున్నలతో పాటు నేతన్నల రుణమాఫీ ప్రకటించామన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలన పుణ్యమా అని ఈ రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.5 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తోందన్నారు. ఈ వడ్డీ చెల్లించేందుకు ప్రభుత్వం అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. దీనికోసం అప్పులు చేస్తుంటే ఎందుకు అప్పులు చేస్తున్నారంటూ మమ్మల్నే ప్రశ్నిస్తున్నారని విమర్శించారు. మా ప్రభుత్వం ఎందుకు అప్పులు చేయాల్సి వస్తోంది. గత ప్రభుత్వ అప్పులకు వడ్డీలు కట్టేందుకే కదా అన్నారు.

## పేదల ఇండ్లు కూలగొడితే జైలుకెళ్లడం ఖాయం

తదితర ప్రాంతాల్లో పర్యటించి మూసీ సుందరీకరణ పేరిట ఇండ్లు కోల్పోతున్న వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నతాధికారు ఆదేశాలు విని ప్రజలను, చట్టాలను పట్టించుకోకుండా పేదల ఇండ్లను కూలగొడితే జైలు పాలవ్వడం ఖాయమని అన్నారు. చిల్లరగాళ్లు, సైకోలు తన గురించి మాట్లాడితే బాధపడనని, పేదల జోలికి వస్తే ఊరుకోనని హెచ్చరించారు. ఎక్కడ కోర్టుకు వెళ్తామోనని దొంగల్లాగా శని, ఆదివారాల్లో ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తోందని మండిపడ్డారు. దమ్ముంటే మూసీని తోడి లోతు పెంచాలని.. భూ సంరక్షణకు గోడ కట్టాలని సూచించారు.నంగరలో అన్ని చెరువులు డ్రైనేజీ వాటర్‌తో కలుషితం అయ్యాయని తెలిపారు. కొబ్బరి నీళ్ల లెక్క హుస్సేన్ సాగర్‌ను చేస్తానని చెప్పిన మాజీ సీఎం కేసీఆర్ పాలన పదేళ్ల పాటు ఏం చేయకుండా ముగిసిందిని అన్నారు. మాటలు చేప్పండం సులభమే కానీ.. చేతల్లో చేయడమే కష్టమని అన్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని, పైసా పైసా కూడబెట్టి ప్రభుత్వం అనుమతులతోనే అంతా ఇండ్లు కట్టుకున్నారని గుర్తు చేశారు. ఇవాళ ఎఫ్టీఎల్, బఫర్ జోన్లు అంటూ ప్రభుత్వం ఆ నిర్మాణాలను కూల్చివేదయం దారుణమని అన్నారు. సర్కార్ తమ జాగీరు లాగా పోలీసులతో వచ్చి బెదరించి ఇండ్లపై మార్కింగ్ చేయండ ఏంటని ప్రశ్నించారు. ముందు ప్రభుత్వం తమతో ఎక్కడా ఇండ్లు కూలగొట్టడం లేదని వారి జోలికి పోవడట్లేదని చెప్పిందని.. తీరా చూస్తే చెప్పిన మాటకు, చేస్తున్న పనికి పొంతన లేదన్నారు.నలభై, యాభై ఏళ్ల క్రితమే ఆ ఇండ్లకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని, రెక్కలు ముక్కలు చేసుకుని పేదలు ఆ ఇళ్లను కట్టుకున్నారని గుర్తు చేశారు. అధికారం శాశ్వతం కాదన.. ప్రభుత్వం పేదలతో గోక్కోవద్దని హితవు పలికారు.

## మోదీ కాదు నన్ను ప్రధానిని చేస్తామన్నారు

ముంబై: కేందమంత్రి నితిన్ గడ్కరీ సంచలన కామెంట్స్ చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలు ముందు, తర్వాత తనను ప్రధాని అభ్యర్థిగా ముందుకు రావాలని ప్రతిపక్షాల నుంచి ప్రపోజల్స్ వచ్చినట్టు గడ్కరీ చెప్పారు. ప్రతిపక్షాలు తనకు మద్దుతు ఇస్తామని చెప్పారని అన్నారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.నితిన్ గడ్కరీ తాజాగా ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ..'మోదీ బదులు ప్రధాని అభ్యర్థిగా ముందుకు రావాలని, తాము మద్దతు ఇస్తామంటూ ప్రతిపక్షాల నుంచి నాకు ప్రపోజల్స్ వచ్చాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత కూడా అలాంటి ప్రతిపాదనలు వచ్చాయి. కానీ, నేను వారి ఆఫర్‌ను తిరిస్కరించాను. మోదీ బదులుగా నేను ప్రధాని అభ్యర్థిగా ముందుకు రావడం అనేది బీజేపీలో చీలిక కోసం ప్రతిపక్షాలు చేసిన ప్లాన్ అని నేను అనుకుంటున్నాను.మోదీ పాలనలో నేను నా బాధ్యతలతో సంతృప్తిగా ఉన్నాను. నాకు ప్రధాని కావాలనే కోరిక ఏమీ లేదు. ఆ పదవి పట్ల ప్రత్యేకమైన ఆసక్తి కూడా లేదు. మొదట నేను ఆర్ఎస్ఎస్ సభ్యుడిని, బీజేపీ కార్యకర్తను. నాకు మంత్రి పదవి ఉన్నా లేకపోయినా నాకు ఒక్కటే. నిబద్ధత కలిగిన కార్యకర్తగా పనిచేసుకుంటాను అంటూ కామెంట్స్ చేశారు.ఇదిలా ఉండగా.. ప్రస్తుత బీజేపీలో 75 సంవత్సరాలు నిండిన వారు కేంద్రమంత్రి పదవులకు కూడా అనర్హులు అన్నట్టుగా రాజకీయాలకు రిటైర్మెంట్ ఇస్తూ సీనియర్లకు బయటకు పంపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మోదీ వయస్సు 74 సంవత్సరాలు కాగా.. ఆయనకు ఈ నియమం వర్తిస్తుందో లేదో తెలియదు. ప్రస్తుతం గడ్కరీ వయసు 67 సంవత్సరాలు కావడంతో గడ్కరీ ప్రధాని స్థానం ఇవ్వాలని పలువురు బీజేపీ, ఆర్ఎస్ఎస్ శ్రేణులు కోరుతున్నట్టు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

## ఢిల్లీలో వాయు కాలుష్యం.. కేంద్ర ప్యానెల్‌పై సుప్రీం మండిపాటు

న్యూఢిల్లీ: ఢిల్లీ వాయు కాలుష్యం విషయంలో కేంద్ర గాలి నాణ్యత కమిటీపై సుప్రీంకోర్టు తీవ్రంగా మండపడింది. దేశ రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యతను పర్యవేక్షించేందుకు, కాలుష్యాన్ని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈమేరకు కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ గాలి నాణ్యతను పర్యవేక్షించడానికి ఎటువంటి కమిటీని ఏర్పాటు చేయలేదని సుప్రీంకోర్టు జస్టిస్‌లు అభయ్ ఎస్ ఓకా, ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం తెలిపిందిచట్టాన్ని పూర్తిగా మరిచారని, ఏ కమిటీలు ఏర్పాటు చేయలేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ఎలాంటి చర్యలు తీసుకున్నారో కనీసం ఒక్కటైనా తెలియజేయాలని కేంద్ర ప్యానెల్‌ను ప్రశ్నించింది. అంతా గాలికి వదిలేశారని మండిపడింది' చట్టాన్ని పూర్తిగా ఉల్లంఘించారు. ఏదైనా కమిటీని ఏర్పాటు చేశారా? మీరు తీసుకున్న ఒక్క చర్యను మాకు వివరించండి. వాయు కాలుష్య చట్టంలోని సెక్షన్ 12%ఖుఎ% ఏ ఆదేశాలను ప్రయోగించారు. అన్నింటినీ గాలికి వదిలేశారు. ఎన్సీఆర్ పరిధి ప్రాంతాల్లో ఏం చేశారో చూపించలేదు.' అని జస్టిస్ ఓకా పేర్కొన్నారు.అయితే %జూుూవీ% ఎలాంటి చర్య తీసుకోలేదని తాము చెప్పడం లేదు కానీ ఆశించిన విధంగా పని చేయలేదని బెంచ్ పేర్కొంది. మూడు నెలలకు ఒకసారి తాము సమావేశం అవుతున్నామని %జూుూవీ% చైర్మన్ రాజేష్ వర్మ తెలియజేయగా.. సుప్రీం ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. అంత సమయం సరిపోతుందా? మీరు తీసుకున్న నిర్ణయాలు సమస్యలకు పరిష్కారం చూపుతున్నాయా? పంట వ్యర్థాలు తగులబెట్టే సంఘటనలు తగ్గుముఖం పడుతున్నాయా అని కోర్టు ప్రశ్నించింది.అలాగే తప్పు చేసిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని కూడా చైర్మన్‌ను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అయితే కేంద్రం తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి.. రెండు వారాల క్రితమే చైర్మన్ చేరారని తెలిపారు. పంజాబ్, హర్యానా అధికారులు, పొల్యూషన్ బోర్డుతో సమావేశాలు జరిగాయని, వారి ప్రధాన కార్యదర్శులకు హెచ్చరికలు జారీ చేశారని %జూుూవీ% చైర్మన్ తెలిపారు. అనంతరం కాలుష్య నియంత్రణకు ఏర్పాటు చేసిన సమావేశాల వివరాలు, చర్యలను తమ ముందుకు తీసుకురావాలని చెబుతూ.. విచారణను వచ్చే గురువారానికి వాయిదా వేసింది ధర్మాసనం.

## డైవర్షన్ పాలిటిక్స్ కోసమే 'హైడ్రా'

హైడ్రాను తెరపైకి తెచ్చిందని బీజేపీ ఎంపీ డీకే అరుణ విమర్శించారు. ఈ విషయమై డీకే అరుణ శుక్రవారం(సెప్టెంబర్27)మీడియాతో మాట్లాడారు.'సామాన్యులను ఉన్నఫలంగా నిరాశ్రయులను చేయడం ఎంత వరకు న్యాయం.హైడ్రా పేరుతో ప్రభుత్వం ప్రజలను బెంబేలెత్తిస్తోంది.హైదరాబాద్ అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారింది.హైదరాబాద్ రావాలంటే పెట్టుబడిదారులు భయపడాల్సిన పరిస్థితి.కేసీఆర్‌కు మించిన అవినీతిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ ప్రజలు గమనిస్తున్నారు.అడ్డగోలుగా టెండర్లు కట్టబెట్టి ప్రాజెక్టులు కేటాయిస్తున్నారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలు మర్చిపోయారా ? నిబంధనలు అందరికీ ఒకేలా ఉండాలి.కొందరికి ఒకలా మరికొందరికి ఇంకోలా నిబంధనలు పెడుతున్నారు.కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలకు హామీలు ఇచ్చి మభ్యపెట్టి మోసం చేశారు.వక్ఫ్ యాక్ట్ 2024 సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) రేపు హైదరాబాద్‌కు రానుంది.వివిధ రాష్ట్రాల్లో కమిటీ ఇప్పటికే పర్యటించింది. ఈక్రమంలోనే రేపు హైదరాబాద్‌లో కమిటీ పర్యటిస్తుంది.తాజ్ కృష్ణ హోటల్‌లో రేపు కమిటీని కలిసి వినతిపత్రాలు ఇవ్వవచ్చు.వక్ఫ్ సవరణ బిల్లుపై దుష్ప్రచారాలను ఎవరు నమ్మొద్దు.వక్ఫ్ బోర్డులు కొందరి చేతుల్లోనే ఉన్నాయి.పేద ముస్లింలకు న్యాయం జరగాలనే లక్ష్యంతోనే ఎన్డీఏ ప్రభుత్వం సవరణ బిల్లును ప్రవేశపెట్టింది'అని డీకే అరుణ పేర్కొన్నారు.

## భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఉండాల్సిందే

ఇప్పటికే అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్, ఫ్రాన్స్ ప్రెసిడెంట్ ఇమాన్యుయెల్ మెక్రాన్ మద్దతు ప్రకటించగా, తాజాగా బ్రిటన్ కూడా భారత్ తరఫున నిలిచింది.భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఉండాల్సిందే అని ఆ దేశ ప్రధాని కైర్ స్టార్మర్ అన్నారు. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 79వ సెషన్ సాధారణ చర్చలో స్టార్మర్ మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిని మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది. సభ్య దేశాల సంఖ్య తక్కువగా ఉండటం వలన కొన్ని ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఉన్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా భద్రతా మండలిని విస్తరించాలని, దేశాల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు.బ్రెజిల్, ఇండియా, జపాన్, జర్మనీలను శాశ్వత సభ్యులుగా ఉండాలని కోరుకుంటున్నాం. ఆఫ్రికా నుంచి రెండు దేశాలకు ప్రాతినిధ్యాన్ని చూడాలనుకుంటున్నాము. ఎన్నికైన సభ్యులకు కూడా ఎక్కువ సీట్లు ఉండాలని ఆయన అన్నారు. అంతకుముందు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేసిన ప్రతిపాదనకు ఫ్రాన్స్ ప్రెసిడెంట్ మెక్రాన్ మద్దతు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్'లో ప్రసంగిస్తూ ప్రపంచ శాంతి, అభివృద్ధికి, సంస్థల్లో సంస్కరణలు అవసరమని నొక్కి చెప్పిన కొద్ది రోజుల తర్వాత మెక్రాన్ నుంచి వ్యాఖ్యలు వచ్చాయి. గత వారం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా మద్దతు తెలిపారు. ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నాయి.

# 30 రోజుల్లో డిజిటల్ హెల్త్‌కార్డులు

ఆలయ పాలక మండలి సభ్యులు ఆహ్వానం పలికారు.ఈ మేరకు సీఎంకు ఆహ్వాన పత్రిక అందజేశారు.శుక్రవారం జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సహా భద్రకాళీ దేశస్థానం పాలక మండలి సభ్యులు రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి, హనుమకొండలో జరిగే భద్రకాళీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలకు హాజరు కావాలని కోరారు. దీనికి సంబంధించిన ఆహ్వానపత్రికను ముఖ్యమంత్రికి అందజేశారు. అనంతరం సీఎంకు భద్రకాళీ దేవి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ శేషు, ఈవో శేషుభారతి సహా ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.రాష్ట్రంలోని తమ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మరో 30 రోజుల్లో ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ (ఎఫ్‌డీహెచ్‌పీ) కార్డులను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. నల్లకుంట ఓయూ రోడ్డులోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఆసుపత్రి ఆవరణలో కొత్తగా నిర్మించిన రెనోవా కేన్సర్ సెంటర్‌ను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి సీఎం రేవంత్ గురువారం ప్రారంభించారు. అనంతరం అక్కడి ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 4 కోట్ల మంది ప్రజల హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటైజ్ చేయాల్సి ఉందన్నారు. ఆ హెల్త్ కార్డులో రోగి గత చికిత్సల వివరాలన్నీ ఉంటాయని.. తద్వారా భవిష్యత్తులో ఆ వ్యక్తి ఏదైనా జబ్బు బారినపడితే పూర్వ చికిత్సలు, రోగ నిర్ధారణ పరీక్షలు, మందుల వివరాలను వైద్యులు కేవలం ఒక క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవడానికి వీలవుతుందని వివరించారు. పేదలకు అతితక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అధికారంలోకి రాగానే తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద వైద్య ఖర్చును రూ. 10 లక్షలకు పెంచిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. సమర్థుడైన వ్యక్తి తోగ్య శాఖ మంత్రిగా ఉన్నారని.. ప్రజలకు సేవ చేసేందుకు గుర్తింపు పొందిన ఎన్జీవోలతో త్వరలో మంత్రి దామోదర సమావేశం ఏర్పాటు చేస్తారన్నా రు. పేదలకు వైద్యం అందించడంలో దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఆసుపత్రి మరో అడుగు ముందుకు వేయడం అభినందనీయమని కొనియాడారు. కేన్సర్ వ్యాధికి వైద్య సేవలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని.. రెనోవా గ్రూప్ ఆఫ్ ఆసుపత్రులు ప్రజాసేవ చేసేందుకు ముందడుగు వేయడం అభినందనీయమని ప్రశంసించారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సంఘం ప్రతినిధులు కూడా భాగస్వాములు కావాలని సీఎం కోరారు.

**డీడీఎంఎస్ స్పోర్ట్స్ స్కూల్‌కు అనుమతి ఇస్తాం..**

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ (డీడీఎంఎస్) ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు అనుమతులు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అలాగే ఓయూ ఆవరణలోని డీడీఎంఎస్ విద్యాసంస్థ స్థలంలో కొంతభాగం రోడ్డు విస్తరణలో పోయిందని ట్రస్ట్ ప్రతినిధులు తన దృష్టికి తెచ్చారని.. ఆ పక్కనే ఓయూ స్థలం ఉంటే డీడీఎంఎస్‌కు ఇవ్వడానికి వీలవుతోందో లేదో అధికారులతో మాట్లాడతానని చెప్పారు. గతంలో కాసు బ్రహ్మానందరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు డీడీఎంఎస్‌కు నాటి ఎంసీహెచ్ ద్వారా ఇచ్చిన పన్ను మినహాయింపులను తిరిగి కొనసాగించే విషయమై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామన్నారు.

**జిల్లాల్లో త్వరలో కేన్సర్ సెంటర్లు: దామోదర**

**రాష్ట్రంలో కేన్సర్ కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయని.. కానీ చివరి దశలోనే కేసులు బయటపడుతున్నాయని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. తొలి దశలోనే కేన్సర్ వ్యాధిని నిర్ధారించి చికిత్సలు అందించేందుకు వీలుగా త్వరలో జిల్లా స్థాయిలో దశలవారీగా కేన్సర్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎండీ శ్రీధర్‌రెడ్డి పెద్దిరెడ్డి, డీడీఎంఎస్ చైర్మన్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.**

# జగన్ డిక్లరేషన్ సంగతి టీటీడీ చూసుకుంటుంది

ఈ మేరకు ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌లోనే జగన్ డిక్లరేషన్ గురించి కూడా పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ డిక్లరేషన్ సంగతి టీటీడీ చూసుకుంటుందని, డిక్లరేషన్ ప్రక్రియపై ఎవ్వరూ అతిగా మాట్లాడాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. అయితే ప్రస్తుతం వైసీపీ మతాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నందున పోలీసులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తుల్ని, ఇతర మతాలని లక్ష్యంగా చేసుకోవద్దంటూ హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హిందువులు అన్యమతస్థులపై అనుచిత వ్యాఖ్యలు చేయొద్దంటూ సూచించారు. ఒకవేళ హిందువులు అలా చేస్తే వైసీపీ ప్లాన్ సక్సెస్ అయినట్లేనని, ఆ పార్టీ ప్లాన్ సక్సెస్ కానివ్వకూడదని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. కాగా.. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో తిరుపతిలో నిరసనలకు దూరంగా ఉండాలని ఆ పార్టీ నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. దీంతో కార్యకర్తలంతా జగన్ డిక్లరేషన్‌పై సైలెంట్ అయ్యే ఛాన్స్‌లు కనిపిస్తున్నాయి.ప్రముఖ నటుడు ప్రకాశ్‌రాజ్‌తో కొన్ని రోజులుగా జరుగుతున్న ఎక్స్ వేదికగా జరుగుతున్న వార్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రకాశ్‌రాజ్ తనకు మంచి మిత్రుడని, రాజకీయంగా భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ ఒకరిపై మరొకరికి ఎంతో గౌరవం ఉందని పేర్కొన్నారు. నటుడిగా



ఆయనను ఎంతగానో గౌరవిస్తానని చెప్పారు. ఆయనతో కలిసి పనిచయడం తనకెంతో ఇష్టమన్నారు. తిరుమల లడ్డూ వివాదంలో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని, దీంతో దోషులకు శిక్ష పడాలన్న ఉద్దేశంతోనే తాను పోస్టు పెట్టానని పేర్కొన్నారు. ప్రకాశ్ రాజ్ పోస్టును తానేమీ తప్పుగా అర్థం చేసుకోలేదని, కాకపోతే 'ఢిల్లీలో మీ స్నేహితులు' అంటూ ఆయన అలా కామెంట్ చేయకుండా ఉండాల్సిందని అన్నారు. ఆయన ఉద్దేశం తనకు అర్థమైందని పవన్ పేర్కొన్నారు.వైసీపీ అధినేత జగన్ తిరుమల పర్యటన ఏపీలో ఉత్కంఠను రేకెత్తిస్తోంది. తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారనే వివాదం పూర్తిగా ముదిరిన వేళ ఆయన తిరుమలకు వెళుతున్నారు. జగన్ తిరుమల పర్యటనను హిందూ సంఘాలు, ధార్మిక సంస్థలు, బీజేపీ, వీహెచ్‌పీ వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. క్రైస్తవుడైన జగన్... హిందూమతంపై, వేంకటేశ్వరస్వామిపై విశ్వాసం ఉందనే డిక్లరేషన్ ఇచ్చిన తర్వాతే శ్రీవారిని దర్శించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. జగన్ ను అలిపిరి వద్దే అడ్డుకుంటామని స్వామీజీలు హెచ్చరించారు. జగన్ కు వ్యతిరేకంగా అలిపిరి వద్ద నిన్న పలువురు స్వామీజీలు నిరసన కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. మరోవైపు, తిరుపతిలో జగన్ కు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాలకు దూరంగా ఉండాలని జనసేన నిర్ణయించినట్టు తెలుస్తోంది. డిక్లరేషన్ అనేది టీటీడీ చూసుకునే ప్రక్రి అని... ఇతర మతాల గురించి ఎలాంటి కామెంట్లు చేయొద్దని పవన్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆందోళన కార్యక్రమాలకు జనసేన శ్రేణులు దూరంగా ఉంటున్నాయి. బీజేపీ శ్రేణులు అప్పుడే రంగంలోకి దిగాయి. ఇంకోవైపు జగన్ పర్యటన నేపథ్యంలో తిరుపతిలో పోలీసు భద్రతను పెంచారు. అనుమతులు లేకుండా ర్యాలీలు, నిరసన కార్యక్రమాను చేపట్టకూడదని పోలీసులు తెలిపారు.

# దసరాలోపు అందరికీ రుణమాఫీ చేయాలి

బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఉండి కొట్లాడుతుందని అన్నారు. ఒకవేళ దసరాలోపు రుణమాఫీ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి సచివాలయాన్ని ముట్టడిస్తామని హరీశ్‌రావు డెడ్‌లైన్ విధించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 490 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రభుత్వం పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. రైతు రుణమాఫీ పేరుతో అన్నదాతలను దగా చేశారని మండిపడ్డారు. రైతు రుణమాఫీని ఎగ్గొట్టేందుకు రేవంత్ ప్రభుత్వం సాకులు చూపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఇప్పటి వరకు సుమారు 21 లక్షల మంది అన్నదాతలకు రుణాలు మాఫీ కాలేదని ఆరోపించారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతర రైతులకు కూడా పూర్తి స్థాయిలో రుణమాఫీ కాలేదని హరీశ్‌రావు అన్నారు.రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ జరిగే వరకు తాను నిద్రపోనని, సీఎం రేవంత్ రెడ్డిని నిద్రపోనీయనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి అంటే ఎగవేతల రేవంత్ రెడ్డిగా మారారని ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు ధర్నా చేపట్టారు. రూ. 2 లక్షల రుణమాఫీతో పాటు రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాలో హరీశ్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ హయాంలో నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే, పంటలు కోతకు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. తాము పదేళ్ల పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా ఇరవై నాలుగు గంటలు కరెంట్ ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దొంగతనంగా రాత్రి కరెంట్ ఇస్తోందని విమర్శించారు. కరోనా సమయంలో కూడా రైతు బంధు ఇచ్చి ఆదుకున్నామన్నారు.రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతుంటే, చేతలు గడప కూడా దాటడం లేదని విమర్శించారు. రైతుబంధు ఇవ్వకుండా రైతులను అప్పులపాలు చేస్తున్నారని ఆరోపించారు. కుంటిసాకులు, అబద్ధాలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. 11 సార్లు కేసీఆర్ సమయానికి రైతుబంధు ఇచ్చాడని, వడ్లు కొనుగోలు చేసి మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో వేశారని తెలిపారు. తద్వారా రైతు విలువను, భూమి విలువను కేసీఆర్ పెంచాడన్నారు. కాంగ్రెస్ వచ్చాక రైతు విలువ, భూమి విలువ తగ్గిందన్నారు.కాళేశ్వరం కూలిపోయిందని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టులోని వంద భాగాల్లోని ఒక్క భాగానికి సంబంధించి రెండు పిల్లర్లు కూలితే కాళేశ్వరమే కూలిపోయినట్లు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్లకు బోనస్ అని చెప్పిన ఈ ప్రభుత్వం ఇప్పుడు సన్నాలకేనని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు.రైతు రుణమాఫీపై తొలి సంతకమని చెప్పిన కాంగ్రెస్, దానిని అమలు చేయలేదని విమర్శించారు. రుణమాఫీ పూర్తిగా చేస్తే తాను రాజీనామా చేస్తానని సవాల్ చేశానని, రైతులకు మేలు జరగడం కంటే తనకు ఎమ్మెల్యే పదవి ఎక్కువ కాదన్నారు. రుణమాఫీకి ఆగస్ట్ 15 గడువు అన్నారని, కానీ చేయలేదన్నారు. రుణమాఫీ మొత్తం రూ.31 వేల కోట్ల నుంచి రూ.18 వేల కోట్లకు పడిపోయిందన్నారు. రుణమాఫీ అయింది తక్కువ... కానోళ్లే ఎక్కువ అన్నారు.

# లక్షల నిర్మాణాలు మావి.. లక్షల కూల్చివేతలు మీవి

డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయిస్తామని ప్రకటించడంతో జీహెచ్ఎంసీ అప్రమత్తమైంది. వివిధ కారణాలతో గ్రేటర్ పరిధిలో నిలిచిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయి.. పూర్తయ్యేందుకు కావాల్సిన నిధులు ఎంత అన్న అంశాలపై ప్రభుత్వానికి ఓ నివేదికను పంపింది. ఈ క్రమంలోనే మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 'మేము నిర్మిస్తే.. మీరు కూల్చేస్తున్నారు, మాది నిర్మాణం.. మీది విధ్వంసం, లక్షల నిర్మాణాలు మావి.. లక్షల కూల్చివేతలు మీవి' అని ఫైర్ అయ్యారు. మూసి నది సాక్షిగా అదిగదిగో మహా నగరంలో కేసీఆర్ లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లని అన్నారు.కాంగ్రెస్ విష ప్రచారాలు, అబద్ధాలు చెప్పిందని అనడానికి మరో సాక్ష్యం ఇదే అంటూ ఎద్దేవా చేశారు. 'కట్టలేదన్నారు.. ప్రజలను మభ్యపెట్టాం అన్నారు, మరి లక్ష ఇండ్లు రాత్రికిరాత్రే ఎక్కడి నుంచి పుట్టుకొచ్చాయి చిట్టి' అంటూ కామెంట్ చేశారు. మీ పాలనలో.. మీ అధికారులే.. మీ టేబుల్ ముందు పెట్టిన డబుల్ లెక్కలు చూసి మతిపోతుందా అని ధ్వజమెత్తారు. కేసీఆర్ నిజం.. అయన హామీలు నిజం.. ఆయన మాట నిజం అని తెలిసి మింగుడుపడటం లేదా అంటూ ఫైర్ అయ్యారు. జూటా మాటలు, మీ కుట్రలకు, మీ దిమాక్ తక్కువ పనుల డ్యామేజ్ కంట్రోల్‌కు ఇవాళ కేసీఆర్ గారి నిర్మాణాలే దిక్కయ్యాయని అన్నారు. కేసీఆర్ లక్ష డబుల్ నిర్మాణాలు నిజం.. కేటాయింపులు నిజమని తెలిపారు. 'మీ నాలుకలు తాటి మట్టాలు కాకపోతే ఇంకోసారి అబద్దాలు మాట్లాడకండి' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.?కల్వకుంట్ల దొరలు అరచేతికి తేనె పూసి మోచేయి నాకించడంలో సిద్ధహస్తులు అయితే.. సిగ్గులేకుండా మాట్లడడంలో సిద్ధహస్తుడు రామారావు అని తెలంగాణ కాంగ్రెస్ వ్యాఖ్యానించింది."మాది నిర్మాణం- మీది విధ్వంసం" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చింది. కేటీఆర్ పోస్ట్ చేసిన 'డబుల్ కసరత్తు!' అంటూ ఓ దిన పత్రికలో వచ్చిన కథనాన్ని పోస్ట్ చేస్తూ దానిపై వివరణ ఇచ్చింది. ఈ సందర్భంగా.. లక్ష ఇండ్లు మీరు నిర్మించారా? ఆశ్చర్యంగా ఉంది కేటీఆర్! అని అన్నది. అలాగే ఆరంభింపరు నీచ మానవులు విఘ్నాయాస సంత్రస్తులై.. యారంభించి పరిత్యజించుదురు విఘ్నాయత్తులై మధ్యముల్ అంటూ.. మీ సగం సగం తెలివికి, సగం సగం పనులకు ఇది సరి తూగుతుందని తెలిపింది.అంతేగాక ట్విట్టర్ టిల్లు.. పదేళ్ళలో మీరు నిర్మించింది నీ ట్విట్టర్ కూతలోనే స్పష్టంగా కనిపిస్తుందని, కండ్లు పెద్దగా చేసి చదువు కనిపిస్తుందని వ్యంగ్యాస్త్రాలు సంధించింది. 2014 నుండి 2023 వరకు 60 వేల ఇండ్లు కూడా పూర్తి చేయలేని చేతగాని దద్దమ్మలు మీరు అని, 2014లో, 2018లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి, గత పదేళ్ళలో లక్ష ఇండ్లు కూడా పూర్తి చేసి పేద ప్రజలకు అందించలేని అసమర్థ ముఖ్యమంత్రి కేసీఆర్ అయితే, అసమర్థ మున్సిపల్ శాఖ మంత్రి నువ్వు అని సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇక అసంబద్ధంగా ఉన్న ఇండ్లను వృథాగా పోనీయకుండా.. రాజకీయాలకు అతీతంగా, మానవీయ కోణంలో ఆలోచించి పక్కా ప్రణాళికతో నేడు ఇండ్లను పూర్తి చేసి పేదలకు పంచాలని భావించి చర్యలు తీసుకుంటే నీకు కండ్లు మండుతున్నాయని ఫైర్ అయ్యింది.ఈరోజు మా ప్రభుత్వం నగర అభివృద్ధిలో భాగంగా పర్యావరణ రక్షణ కోసం, భవిష్యత్ నీటి అవసరాల కోసం, వరదల నుండి, కరువు పరిస్థితులను ఎదుర్కోవడం కోసం మూసి నదీ ప్రక్షాళన చేసి, ఉపాధి, పర్యాటక అవకాశాలు పెంచడం కోసం కృషి చేస్తుందని చెప్పారు. దీనిపై సిగ్గు తప్పి మాట్లాడానికి ఏమాత్రం వెనక్కి తగ్గకుండా.. అది మీ గొప్పతనంగా భావించడం చూస్తుంటే అధికారం పోయిన బాధతో, నాడు మంత్రిగా అధికారంలో ఉండి నీ సినిమా దోస్తుల దగ్గర నువ్వు వేసే వేషాలు నేడు లేకపోవడంతో నీకు మతి స్థిమితంగా లేనట్టుందని అన్నది. అంతేగాక మీ బీఆర్ఎస్ లో ఉన్న డాక్టర్ల సలహా తీసుకొని, వచ్చి గాంధీ లేదా ఉస్మానియా హాస్పిటల్ లో అడ్మిట్ అయితే, మీ పదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసం స్పష్టంగా కనిపిస్తుందని టి కాంగ్రెస్ రాసుకొచ్చింది.

## మరొక హిజ్బుల్లా కమాండర్‌ను చంపిన ఇజ్రాయెల్

ఇప్పటికే ప్రధాన కమాండర్లను హతమార్చిన దళాలు, తాజాగా మరొక హిజ్బుల్లా కమాండర్‌ను చంపాయి. హిజ్బుల్లా డ్రోన్ విభాగం కమాండర్ అయిన ముహమ్మద్ హుస్సేన్ స్రోర్‌ను ఇజ్రాయెల్ మిలిటరీ చంపింది. బీరుట్‌లోని ఒక అపార్ట్‌మెంట్ భవనంపై వైమానిక దాడి చేయగా, దానిలో ఉన్న ముహమ్మద్ హుస్సేన్ మరణించాడు. నివేదికల ప్రకారం, 1973లో జన్మించిన ఆయన, దేశంలోని హౌతీ తిరుగుబాటుదారులకు శిక్షణ ఇవ్వడానికి యెమెన్‌కు హిజ్బుల్లా పంపిన అనేక మంది అగ్ర సలహాదారులలో ఒకరు. అయితే కమాండర్ మృతి వార్తలపై హిజ్బుల్లా గ్రూప్ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు గురువారం అమెరికా, ఫ్రాన్స్, ఇతర మిత్రదేశాల 21 రోజుల సంధి ప్రతిపాదనను తిరస్కరించిన తరువాత ఈ ఘటన చోటుచేసుకుంది. అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్ , ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జపాన్, కీలకమైన గల్ఫ్ అరబ్ దేశాలు లెబనాన్‌లో పరిస్థితి తట్టుకోలేని విధంగా ఉంది. ఈ యుద్ధాన్ని ముగించాలని ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. అయినప్పటికీ కూడా ఇజ్రాయెల్ వాటన్నింటిని పట్టించుకోకుండా లెబనాన్‌పై విరుచుకుపడుతూనే ఉంది. లెబనాన్ చుట్టుపక్కల ఉన్న హిజ్బుల్లా బలగాలపై ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఈ వారంలో 700 మందికి పైగా మరణించారు.

## ఇక మాటల్లేవ్... చేతలే

ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చాలాసార్లు స్పష్టం చేశారు. తాజాగా లెబనాన్ నుంచి తమ భూభాగంపై దాడులు చేస్తున్న హిజ్బుల్లా తీవ్రవాదులను మట్టుబెట్టడానికి వైమానిక దాడులు చేస్తున్నట్లు చెప్పారు. ఇకపై మాటల్లేవు చేతలే వారికి జవాబు చెబుతాయని తాజాగా వెల్లడించారు. ఈ విషయంలో అమెరికా ప్రతిపాదించిన 21 రోజుల కాల్పుల విరమణను నెతన్యాహు లెక్కచేయలేదు. మరింత తీవ్రమైన దాడులు చేయాలని తన బలగాలను ఆదేశించారు. లెబనాన్ లోని హిజ్బుల్లా స్థావరాలపై బాంబుల వర్షం కురిపిస్తూనే ఉన్నారు.గడిచిన వారం రోజుల్లో హిజ్బుల్లా లీడర్లను టార్గెట్ చేసి నాలుగుసార్లు వైమానిక దాడులు చేశామని, ఆ సంస్థకు చెందిన కీలక నేతలను మట్టుబెట్టామని వివరించారు. గురువారం జరిపిన దాడిలో హిజ్బుల్లా ఎయిర్ యూనిట్ కమాండర్ మహ్మద్ హుస్సేన్ స్రుర్ ను చంపేశామని నెతన్యాహు చెప్పారు. హమాస్ దగ్గర బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులు క్షేమంగా తిరిగి తమ ఇళ్లకు చేరుకునేలా చూడడమే తమకు ముఖ్యమని తేల్చిచెప్పారు. ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహం అక్కర్లేదని, హిజ్బుల్లాపై దాడులు ఆపేదే లేదని స్పష్టం చేశారు. ఇకపై మాటలు కాదు చేతలే హిజ్బుల్లాకు జవాబుచెబుతాయని నెతన్యాహు ట్వీట్ చేశారు.

## ఏటూరునాగారం బ్లడ్ దోనర్స్ ఆధ్వర్యంలో
# నిరుపేద విద్యార్థికి సైకిల్ బహుకరణ



ఏటూరునాగారం(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఏటూరునాగారం గ్రామం లోని కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయం లో పేద విద్యార్థి అయినా పూస పల్లవి కి బ్లడ్ డోనర్స్ గౌరవ సభ్యులు బెల్లం శ్రీనివాస్ సహకారం తో సైకిల్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా విచ్చేసిన సాయి బాబా దేవాలయం చైర్మన్ ప్రభాకర్, బ్లడ్ డోనర్స్ గౌరవ సలహాదారులు ఖాజా పాషా విచ్చేసి విద్యార్థులకు పదవ తరగతి లో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న ఇద్దరు విద్యార్థులకు బహుమానం అందచేస్తాం అని అన్నారు. పేదవాడి జీవితాన్ని మార్చేది కేవలం చదువు మాత్రమే అని, చదువు మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనర్స్ మహమ్మద్ మున్నా, మల్యాల పవన్ చామర్తి కిషోర్, రాజేందర్, రోకేష్, రెడ్డి రామ్, కీలకత్తుల ప్రశాంత్ కేజీబీవీ ప్రత్యేక అధికారి మడే అరుణ, ఉపాధ్యాయ సిబ్బంది శ్రీదేవి, రమాదేవి, స్వరూప, విజయ, వరలక్ష్మి, కౌసల్య, రమ్యకృష్ణ, రేఖరాణి, నాగలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల
## ఎన్ఎస్ఎస్ స్వచ్ఛతాహి సేవ ర్యాలీ కార్యక్రమం



ఏటూరునాగారం(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటును నాగారం ఎన్ఎస్ఎస్ శాఖ మరియు మనం వెల్ఫేర్ సొసైటీ వారి సహకార ఆధ్వర్యంలో "స్వచ్ఛతాహి సేవా"వారోత్సవాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణ స్వచ్ఛతనం పచ్చదనంపై అవగాహన ర్యాలీ కార్యక్రమం ప్రారంభించే



ముందు తేదీ 28 9 2024 రోజున స్వతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్ మరియు కవి గుర్రం జాషువా ల జయంతిలు ఉన్నందున వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి డిగ్రీ కళాశాల నుండి ర్యాలీ ప్రారంభమై విద్యార్థులు పెద్ద ఎత్తున ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ రక్షణ, పచ్చదనం స్వచ్ఛదనం వంటి నినాదాలు చేస్తూ ర్యాలీగా ఐటీడీఏ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డా.డి.నవీన్.ఎంఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య,మనం వెల్ఫేర్ బాధ్యులు చెవులం శ్రీనివాస్,జ్యోతి, ఫాతిమా, సంపత్,రమేష్,సుమలత,శేఖరు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ఉద్యోగులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
### ఎన్ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు.



ఏటూరునాగారం(తాడ్వాయి) (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: దాడులు సమస్యలకు పరిష్కారం కావు గోవిందరావుపేట, ఏటూరునాగారం మండల కమిటీల అధ్యక్షులు సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, గంపల శివకుమార్, ములుగు పట్టణ అధ్యక్షులు కొడిపాక రవి ములుగు జిల్లా తాడ్వాయి రేంజ్ దామరవాయి బీట్- 2 ఫారెస్ట్ ప్రాంతంలో అటవీ అధికారులు, ఉద్యోగులపై దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అడవులు, అటవీ సంపద పరిరక్షణే లక్ష్యంగా ఉద్యోగాలు నిర్వర్తిస్తున్న అధికారులను, ఉద్యోగులను, సిబ్బందిని ఇబ్బందులకు గురి చేసేవారు ఏ స్థాయిలో వారైనను వదిలిపెట్టకూడదని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై, సిబ్బందిపై ఎవరైనా దాడికి పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. గోవిందరావుపేట, ఏటూరునాగారం మండల శాఖల అధ్యక్షులు సన్నగుండ్ల వెంకటేశ్వర్లు గంపల శివకుమార్, ములుగు పట్టణ అధ్యక్షులు కోడిపాక రవి లు మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారుల పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడిలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రోజురోజుకు అడవులు అంతరించిపోతున్నాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరులపై ఉందని అన్నారు. భౌతిక దాడులతో ఏ సమస్యలు పరిష్కారం కావని ఏదైనా ఉంటే లీగల్ గా సమస్యలుపరిష్కరించుకోవాలని సూచించారు.

## ఘనంగా విశ్వకవి సామ్రాట్ గుర్రం జాషువా
## 129వ జయంతి వేడుకలను నిర్వహించిన
### మాదిగ సంక్షేమ సంఘం, రామవరం.



కొత్తగూడెం(గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలోని మాదిగ సంక్షేమ సంఘం (అంబేద్కర్ భవన్) నందు ఘనంగా విశ్వకవి సామ్రాట్ గుర్రం జాషువా గారి 129వ జయంతి వేడుకలు నిర్వహించారు. మాదిగ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ 1895 సంవత్సరంలో సెప్టెంబర్ 28న గుర్రం జాషువా జన్మించారని, చిన్నతనం నుండే కుల వివ క్షతను ఎదుర్కొని అనేక అవమానాలతో మంచి కవిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ప్రపంచ స్థాయికి ఎదగడం జరిగిందన్నారు. 1941 సంవత్సరంలో గబ్బిలం రచనతో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని, క్రీస్తు చరిత్ర , అనేక రచనలు రాశారన్నారు,ఆ రచనలు గుర్తించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1970 లో ఆంధ్ర యూనివర్సిటీ కళా ప్రపూర్ణ పురస్కారం ఇవ్వడం జరిగింది, అదేవిధంగా భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో ఆయనను ఘనంగా సత్కరించిందన్నారు. ఈ కార్యక్రమానికి మొదట మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు బొంకూరి పోశం, మన్నెంపెల్లీ కోటేశ్వరరావు గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న, జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా నాయకులు కొత్తూరి మదనయ్య, ఇండిగపల్లి శంకర్, కూరగాయల శ్రీనివాస్, బొంకూరి పోశం, జంగం కృష్ణ, నమిల్ల మధు, తదితరులు పాల్గొన్నారు

## ఈరోజు అనగా తేదీ శిశు సంక్షేమ శాఖ 28.09.2024 శనివారం రోజున జాయింగ్ డైరెక్టర్.

# కలెక్టర్ ని కలిసిన రాష్ట్ర



ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యాలయం నుండి అక్కేశ్వరరావు జాయింట్ డైరెక్టర్ (స్కీమ్స్) మరియు వారి బృందం జిల్లాలో క్రష్ సెంటర్లను ఏర్పాటు చేయడం గురించి ఉన్నటువంటి సౌకర్యాలు, వసతులు - అనుకూలమైన పరిస్థితుల గురించి చర్చించడానికి గౌరవ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ని కలెక్టర్ కార్యాలయంలో కలిసి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వరరావు మాట్లాడుతూ మహిళాభివృద్ధి శిశు



సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో జిల్లావ్యాప్తంగా 30 క్రష్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అందులో భాగంగా ప్రస్తుతం ఆరు క్రష్ సెంటర్లను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా కలెక్టర్ కి వివరించారు. ఈ క్రాస్ సెంటర్లో ఏర్పాటు కొరకు జిల్లాలోని నాలుగు ఐసిడిఎస్ ప్రాజెక్టుల నుండి సిడిపిఓ ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అందుకు ప్రత్యేక బృందంఒకటిపర్యవేక్షిస్తున్నదని తెలిపారు. ఈ సందర్శనలో భాగంగా అక్కేశ్వరరావు జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వరరావు జిల్లాలోని సఖి కేంద్రాన్ని సందర్శించి సఖి కేంద్రం ద్వారా బాధితులకుఅందుతున్నటువంటి సేవలను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా సఖి కేంద్రం యొక్క రికార్డులను పరిశీలించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. మరియు జిల్లాలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ హెల్ప్ లైన్ మహిళా సాధికారత కేంద్రం మరియు సఖి మొదలైన శాఖల సిబ్బంది అందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సస్ సంక్షేమ శాఖ ద్వారా మహిళలకు పిల్లలకు దివ్యాంగులకు ప్రత్యేక అవసరాలు కలిగిన అందరికీ కూడా అత్యవసర సర్వీసులు ఇతర సహాయ సహకారాలు అందించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని సిబ్బంది అందరూ మానవతా దృక్పథంతో ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ స్కీమ్స్ డైరెక్టరేట్ సిడిపిఓ శ్వేత, జిల్లా సంక్షేమ అధికారి కే శిరీష, తాడ్వాయి సిడిపిఓ మల్లీశ్వరి,ఏటూరునాగారం సిడిపిఓ ప్రేమలత, వెంకటాపురం సిడిపిఓ ముత్తమ్మ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జయ ఓంకార్, సఖి సెంటర్ అడ్మిన్ లావణ్య మరియు వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# మీ సేవ సర్వీసు ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవు
### జిల్లా మేనేజర్ దేవేందర్.



ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: మీసేవ సర్వీసులలో ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవని సర్వర్ సమస్య పరిష్కారం చేశామని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తెలిపారు.అన్ని రకాల సాంకేతిక సమస్యలను నివృత్తి చేశాం.అన్ని రకాల మీసేవ సర్వీసులకి మీసేవ కేంద్రాల్లో అప్లికేషన్ చేసుకోవచ్చు



హైదరాబాద్ మీసేవ స్టేట్ డేటా సెంటర్ లో కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా మీసేవ సర్వీసుల విషయం లో ప్రజలకు కొంతవరకు జాప్యం జరిగినది. సర్వర్ సమస్య వలన కొంత వరకు డేటా లాస్ అయింది. దానికి అనుగుణంగా జులై 10 నుండి సెప్టెంబర్ 12 వరకు అప్లికేషన్ చేసుకున్న దరఖాస్తులు ఏవైతే అప్రూవ్ లేదా రిజెక్ట్ కాకుండా ఇంకా పెండింగ్ లో ఉన్నాయో, అట్టి దరఖాస్తులను సంబంధిత అధికారుల లాగిన్ నుండి తిరిగి మీసేవ లాగిన్ కి పంపించబడ్డాయి. కావున అట్టి దరఖాస్తుదారులు మీసేవ కేంద్రం లో మరల డాక్యుమెంట్స్ సమర్పించవలసి ఉంటుందని తెలిపారు . దరఖాస్తుదారునికి మీ సేవలో మళ్లీ డాక్యుమెంట్స్ సమర్పించవలసిందిగా ఆఫీస్ నుండి మెసేజ్ రూపం లో తెలియచేయడం జరిగింది. దీనికి మీసేవ లో ఎటువంటి అదనపు రుసుము లితీసుకొనబడదనిలితెలిపారు. ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం సెప్టెంబర్ 15 నుండి కులం, ఆదాయం, నివాసం, జనన, మరణ, మరియు ఇతర అన్ని రకాల సర్వీసులు ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. సర్వర్ సమస్య పరిష్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని మీసేవ కేంద్రాలను పరిశీలించి మీసేవ నిర్వాహకులతో సాంకేతిక సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే మీసేవ నిర్వాహకులు నిర్ణయించిన రుసుము కంటే అధికరుసుము తీసుకోకూడదని హెచ్చరించారు. సిటిజన్ చార్టర్, మీసేవ లోగో, పవర్ బ్యాకప్, ఇంటర్నెట్, ధరణి ఫ్లెక్సీ స్, పరిష్కారం కాల్ సెంటర్ 1100, తహసిల్దార్ కాంటాక్ట్ నెంబర్స్ నీ తప్పనిసరిగా మీసేవ కేంద్రాలలోపొందుపరచవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ డిఎమ్ విజయ్ మరియు మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

### కూలీన చెట్లను పునర్జీవించేలా చర్యలు చేపట్టాలి..
### మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్.

# అటవీసంపదను కాపాడుకోవాలి



ఏటూరునాగారం(మేడారం)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా తాడ్వాయి మేడారం అడవీమార్గంలో ఆగస్టు 30న భారీ పెనుగాలులకు కూలిపోయిన చెట్లను కాపాడుకోవాలని, వాటి స్థానంలో నూతనంగా మొక్కలను నాటాలని, పునర్జీవించేలా చర్యలు చేపట్టాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శనివారం తాడ్వాయి మండలంలోని మేడారం ప్రధాన రోడ్డులో నేలబారిన చెట్లను నాయకులు, రిటైర్డ్ అటవీశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళకాతం,



ఆరేబీయాసముద్రంలో జరిగిన గాలుల ఒత్తిడి ఈ ప్రదేశంలో పడడం వల్ల సుమారు 15వందల ఎకరాల వరకు చెట్లు నేలబారాయి అన్నారు. అందమైన అడవి నేలకూలి భయభ్రాంతులకు గురిచేసిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్క ఈ కూలిన చెట్ల ప్రదేశాలకు ఎవరు వెళ్లకుండా, ఎవరు కూడా హానీ తలపెట్టకుండా ఇరువైపు కంచెను ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం నుంచి క్యాంపన్ నిధులతో ఈ సంరక్షణ చర్యలు చేపట్టాలని అటవీశాఖ మంత్రి సురేఖను కోరారు. స్థానిక ప్రజలు, అటవీశాఖ అధికారులు ఈ కూలినచెట్ల ప్రదేశాల్లో మళ్లీ మొక్కలను పెంచాలని కోరారు. మేడారం సమ్మక్క సారలమ్మ దయతోనే మనం క్షేమంగా ఉన్నామన్నారు. ఆ తల్లి దర్శనానికి వచ్చే భక్తులు సైతం ఇక్కడ వంట చేసుకోవద్దని, నిప్పుపెట్టొద్దని వేడుకున్నారు. మన అడవీని మనం రక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, నాయకులు దుర్గం రమణయ్య, సుధీర్, గోవింద్‌నాయక్, మస్రగాని కుమారస్వామి, కాకులమర్రి ప్రదీప్‌బాబు, తాదూరి రఘు, బాస పుల్లయ్య, భాస్కర్, గండెపల్లి నర్సయ్య, కాతం యాదగిరి, ఖలీల్, చంద్రబాబు, బోజారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.4.70కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన

### మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా. కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం మున్సిపాలిటీలో ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటి పరిస్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 6 నుంచి 12వార్డుల్లో రూ.4.70కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైన్లు, పార్కుల నిర్మాణపనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుక్రవారం శంకుస్థాపన చేసి ఇప్పటికే పూర్తయిన పనులకు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ గడిచిన పదినెలల కాలంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రోడ్లు, పారిశుద్ధ్య సమస్య పరిస్కారానికి డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణపనులు శరవేంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రజల ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. త్వరలో మంజూరు కానున్న ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందించి గృహ వసతి కల్పిస్తామని తెలిపారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా, పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో లోపాలు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. తమ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై దృష్టిసారించి నాణ్యతతో పనులు జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే కాకుండా ప్రజలపై కూడా ఉంటుందన్నారు. మరో 4.30కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరుగుతాయని కూనంనేని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్ శేషాంజన్ స్వామి, ఇరిగేషన్ డీఈ రవికుమార్ , కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, మునిగడప పద్మ, బోయిన విజయ్ కుమార్, నరసింహ, నాయకులు పేయ్యాల రంగారావు , బరిగెల భూపేష్ ,మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, పాటి మోహన్, ఆర్ దేవదాసు, ఉరుసు శివ దర్శన్, ఫేహీమ్, సుధాకర్, రామారావు, దుర్గ, గోపికృష్ణ, ఖయుమ్, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

ఇరుపక్షాలు గెలిచినట్లే -సురేష్, సీనియర్ సివిల్ జడ్జి




లోక్ అదాలత్ లో కేసును రాజీ చేసుకోడంవలన ఇరుపక్షాలు గెలిచినట్లేనని అదే కోర్టులో జడ్జిమెంట్ వస్తే ఒక పక్షమే గెలుస్తుందని, మరోపక్షం ఓడిపోతుందని, ఓడిపోయినోడు కోర్టులో ఏడిస్తే, గెలిచినోడు ఇంటికిపోయి ఏడుస్తాడని సామెత అందుకనే లోక్ అదాలత్ లో కేసులను రాజీచేసుకుని ప్రశాంతమైన జీవితం గడపాలని సీనియర్ సివిల్ జడ్జి సురేష్ చెప్పారు. మహబూబాబాద్ ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. రవీంద్రశర్మ అదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జి మాట్లాడుతూ పైవిదంగా చెప్పడం జరిగింది. వివిధ కేసుల్లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని సూచిం చారు. జాతీయ లోక్ అదాలత్లో రాజీపడ గలిగే క్రిమినల్, సివిల్ భూ తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ (దొంగతనాలు), ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని కుటుంబసభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి, తిరుపతి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, పద్మాకర్ రెడ్డి, జిల్లాకోర్టు పబ్లిక్ ప్రాసెక్యూటర్, చిలుకమారి వెంకటేశ్వర్లు, జిల్లా కోర్ట్ పరిపాలనధికారి,క్రాంతికుమార్న్యాయవాదులు, పోలీఅధికారులు, కోర్ట్ కానిస్టేబుల్స్, కక్షిదారులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలకు న్యూట్రిషన్ కిడ్స్ అందజేసిన

షేపార్డ్ - బేరా సొసైటీ ప్రతినిధులు

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్ శ్రీ సత్య అలయన్స్ కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు న్యూట్రిషన్ కిడ్స్, బిస్కెట్లు, పోషక పానీయాలు గల పదార్థాలు పాఠశాల విద్యార్థిలకు అందజేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ సొసైటీ చైర్మన్ రోయ్యూరు సురేష్, బేరా సొసైటీ చైర్మన్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ సొసైటీ సెక్రటరీ ధరావత్ రెడ్డి నాయక్ విద్యార్థినులకు న్యూట్రిషన్ కిడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్



రొయ్యూరు సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు, గ్రామాలలో పేదవారికి, ఇటీవల కాలంలో సంభవించిన వరద బాధితులకు సహాయర్థం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్, బేరా సొసైటీ ఆధ్వర్యంలో మా వంతుగా సహాయం చేయడానికి ముందుకు వచ్చాము. మానుకోట జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు సమాజంలోని వెనుకబడిన మరియు వెనుకబడిన వర్గాల బాలికలకు అందుబాటులోకి మరియు నాణ్యమైన విద్యను అందించడానికి విద్యాపరంగా వెనుకబడిన బ్లాకులలో ఏర్పాటు చేయబడిన బాలికల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. కావున బాలికలు ఈ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ను సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షేపార్డ్ చైర్మన్ రొయ్యలు సురేష్, సెక్రటరీ ధారావత్ రెడ్డి నాయక్, బేరా సొసైటీ ప్రతినిధులు, కస్తూరిబా బాలికల విద్యాలయం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# చేతన గ్లోబల్ ఫౌండేషన్ కు సేవా రంగంలో అవార్డు



బయ్యారం(గౌతమ్ న్యూస్): గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు సంస్కృతి విభాగం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో భాగంగా చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెనిగళ్ల రవి కుమార్,ప్రతిష్టాత్మకమైనటువంటి ఎక్స్ లెన్స్ అవార్డు ను సామాజిక సేవలో భాగంగా గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని గుంటూరు జిల్లా పొన్నూరు శాసన సభ్యులు దూదిపాళ్ల నరేంద్ర కుమార్




అందించినట్లు బయ్యారం మండలం చేతన ఫౌండేషన్ వెనిగళ్ల అనిల్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలోఇండియా,అమెరికా వంటి దేశాలలో చేతన ఫౌండేషన్ అందించిన సేవలను గుర్తించి ఈ అవార్డ్ అందించినట్లు తెలిపారు. చేతన ఫౌండేషన్ వాలంటీర్లు అందిస్తున్న సామాజిక సేవను మంత్రులు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, గ్రేటర్ గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు కల్చరల్ అధ్యక్షులు కృష్ణ లామ్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

# కల్వకోల్ లో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామంలో శనివారం విప్లవ వీరుడు దేశం కోసం తన ప్రాణాన్ని బలి తీసుకున్న భగత్ సింగ్ జయంతి వేడుకలు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైభవంగా నిర్వహించారు, సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు కోళ్ల యేసయ్య, కామ్రేడ్ కురుమయ్య, సీపీటీ అంజి, అలియాస్ ఆంజనేయులు ఆర్య శివ ,లక్ష్మీనారాయణ, తదితరులు భగత్ సింగ్ ఈ దేశానికి చేసిన సేవలను ఆయన ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకున్నారు స్వాతంత్రం అంటే అధికార మార్పిడి కాదని అందరికీ విద్య ఉద్యోగం స్వేచ్ఛ కలిగిన రోజే నిజమైన స్వాతంత్రం లభించినట్లు అంటూ ఉరికొయ్యను ముద్దాడిన భగత్ సింగ్ సేవలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి ఉరికంబం ఎక్కి ప్రాణాలను బలి తీసుకున్న గొప్ప విప్లవకారుడు భగవత్ సింగ్ ఈ దేశానికి చేసిన కృషి నేటికీ మరువలేనిదని అన్నారు, విప్లవ యోధుడు భగత్ సింగ్ సేవలను కొనియాడారు,ఈ సందర్భంగా భగవత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,




# భగత్ సింగ్ జయంతి వేడుకలు

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి

### భగత్ సింగ్ ఆశయ సాధన కై ఉద్యమిద్దాం.

### పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామంలో స్వతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు, పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. సుదీర్ఘంగా రెండు వందల సంవత్సరాలు పరిపాలించిన బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడ లాడించిన షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని అన్నారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. భరతమాత దాస్య సుంకాలు విముక్తి కోసం. అతి చిన్న వయసులోనే పోరాట బాట పట్టి 23 సంవత్సర కాలంలోనే ఉరికామాన్ని ఎక్కిన ముద్దాడిన చరిత్ర ఉన్న నాయకుడు భగత్ సింగ్ అని అన్నారు. దేశ స్వతంత్రం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్క చేయలేదని. భారతదేశ మీద ఎంత ప్రేమ ఉన్నదో భగత్ సింగ్ ని స్ఫూర్తిగంగ తీసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు భగత్ సింగ్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. మన హక్కులు మన సమస్యలు పరిష్కరించుకోవాలంటే పోరుబాట పట్టాలని భగత్ సింగ్ ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమం నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# నలంద డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలకు హాజరైన

## కాకతీయ విశ్వవిద్యాలయ ఎస్.డి.ఎల్.సి.ఈ మాజీ డైరెక్టర్ ప్రముఖ రాజనీతి శాస్త్ర నిపుణులు డాక్టర్ దినేష్ కుమార్, సి.డి.సి.డీ రామచంద్రన్



మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్తి గార్డెన్ లో నలంద డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ వై కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయ ఎస్ డి ఎల్ సి ఈ మాజీ డైరెక్టర్ ప్రముఖ రాజనీతి శాస్త్ర నిపుణులు డాక్టర్ దినేష్



కుమార్, సి డి సి డీ రామచంద్రన్ హాజరై విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలని ఎన్ని అవాంతరాలు ఎదురైన వాటిని అధిగమించాలి అని గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగితే విజయం తథ్యమని అన్నారు. రాజనీతి శాస్త్ర విశ్రాంత ఆచార్యులు సిహెచ్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఒక మంచి లక్ష్యం ఉండాలని దాని సాధనకు కావలసిన పుస్తకాలను సమకూర్చుకొని ముందుకు సాగితే లక్ష్యం నెరవేరడం ఖాయమని ప్రసంగించారు. కళాశాల చైర్మన్ నూకల రంగారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయ సాధనకు ప్రతి విద్యార్థి సరైన ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు అలాగే కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య ద్వారా ప్రతి ఒక్కరూ ముందుకు సాగితే భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాలు నెరవేర్చుకుంటారని తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేస్తూ కన్న ఊరు కన్నవారి కలలను సహకారం చేయాలంటే కష్టపడి చదవాల్సిందేనని, నేటి యువత చరవాణి మాయలో పడి భవిష్యత్తును కొంత ఇబ్బందికరంగా చేసుకుంటున్నారని దానిని ఎంతవరకు అవసరమో అంతవరకే ఉపయోగించుకొని మనకు కావలసిన నైపుణ్యాలు దాని ద్వారా పొందగలిగితే భవిష్యత్తు బంగారం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డోలి సాధన, జూనియర్ ప్రిన్సిపాల్ శ్రీపాల్ రెడ్డి, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే బి శంకర్, పారామెడికల్ ఇన్చార్జి కృష్ణారావు, అధ్యాపకులు ప్రసాద్, రమేష్, శేఖర్, గౌస్ బాషా, ఉప్పలయ్య, నరేష్, ముత్తయ్య, కే.ప్రసాద్, రేణుక, రాజు, భాస్కర్, రవికుమార్ తదితరులు పాల్గొనగా గత సంవత్సరం రెండు నాలుగు ఆరు సెమిస్టర్ ఫలితాలలో నలంద డిగ్రీ కళాశాలను విజయదుందుభి మోగించి ఎన్నో అద్భుతమైన ర్యాంకులు సాధించి కళాశాల ప్రాముఖ్యతను రాష్ట్రంలో నిలిచే విధంగా చేసినా విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలతో సత్కరించారు. అలాగే సమావేశానికి ప్రత్యేక అతిథులుగా వచ్చిన విశ్వవిద్యాలయ బాధ్యులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. సమావేశం అనంతరం విద్యార్థిని విద్యార్థులు చేసిన నాటకాలు, సందేశపూరితమైన స్కిట్లు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో రైస్ బ్యాగ్ చాలెంజ్ - 125 లో భాగంగా 25కేజీల రైస్ , నిత్యవసర సరుకులు పంపిణీ




వరంగల్(గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో డీజిల్ కాలనీ , కాజీపేట , హనుమకొండ జిల్లాకు చెందిన మలుగు పవన్ కుమార్ – వెన్నెల దంపతుల కూతురు " మలుగు ప్రణవి " హ్యాపీనెస్ కోసం మలుగు పవన్ కుమార్ – వెన్నెల దంపతుల సహకారంతో లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు రైస్ బ్యాగ్ చాలెంజ్ – 125 లో భాగంగా 25కేజీల రైస్ , నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలుగు పవన్ కుమార్ – వెన్నెల , మలుగు ప్రణవి , మలుగు ప్రణతి , మలుగు ప్రణవ్ , పులి కిరణ్ కుమార్ , పులి అభినవ్ నాగ్ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో పొల్యూషన్ ను నివారించేందుకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్..!

**న్యూఢిల్లీ,:** సాధారణంగా ఢిల్లీలో పొల్యూషన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. ముఖ్యంగా డిసెంబర్, జనవరి మాసాల్లో అయితే పొల్యూషన్ విపరీతంగా ఉంటుంది. చాలా సందర్భాల్లో మనం ఢిల్లీ పొల్యూషన్ గురించి వింటుంటాం. ఈ పొల్యుషన్ ని నివారించేందుకు తాజాగా ఢిల్లీ ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. దీంతో పొల్యూషన్ లేకుంటే ఢిల్లీ రూపురేఖలు మారుతాయని భావిస్తోంది సర్కార్. ఢిల్లీలో పొల్యూషన్ ను నివారించేందుకు యాక్షన్ ప్లాన్ ను ప్రకటించింది అతిషి ప్రభుత్వం. దాదాపు 21-పాయింట్లతో శీతాకాల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది ఢిల్లి సర్కార్. వాతావరణం ప్రతికూలంగా మారినప్పుడు కాలుష్యం తగ్గించడానికి శీతాకాల కార్యాచరణను రూపొందించింది. ముఖ్యంగా అక్టోబర్ 7 నుంచి నవంబర్ 7 వరకు ఢిల్లీలో దుమ్ముకు వ్యతిరేఖంగా ప్రచారం చేయనున్నారు. కాలుష్య నివారణ కోసం రంగంలోకి 523 బృందాలు పని చేయనున్నట్టు సమాచారం. అతిషి నేతృత్వంలో కీలక నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమనే చెప్పాలి.

# మహారాష్ట్ర ఎన్నికలు ఎప్పుడని అడిగితే ఈసీ ఏమన్నారంటే



ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ శనివారంనాడిక్కడ సమీక్షించారు. ఆయనతో పాటు ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, ఎస్.ఎస్.సంధు, జిల్లా ఎలక్టోరల్ అధికారులు , ఎస్పీ, మున్సిపల్ కమిషనర్లు, డివిజనర్ కమిషనర్లు, పలువురు ప్రభుత్వ సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో లోక్సభ ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న ఎన్నికల నేరాలపై విచారణను వేగవంతం చేయాలని రాష్ట్ర పోలీస్ అధికారులను ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ అదేశించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఎన్నికల తేదీలపై అడిగిన ప్రశ్నలకు రాజీవ్ కుమార్ సమాధానమిస్తూ, మహారాష్ట్రలోని 288 నియోజకవర్గాల్లో 25 ఎస్సీ, 29 ఎస్టీ నియోజకవర్గాలు ఉన్నట్టు చెప్పారు. ప్రస్తుత మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26వ తేదీతో ముగుస్తుందని, అందువల్ల ఆ తేదీకి ముందే ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంటుందని వివరించారు. రాష్ట్రంలో మొత్తం 9.59 కోట్ల అర్హులైన ఓటర్లు ఉన్నారని, వారిలో 4.59 కోట్ల మంది పురుషులు, 4.64 కోట్ల మంది స్త్రీలు ఉన్నట్టు చెప్పారు. 18-19 ఏళ్లు కలిగి తొలిసారి ఓటింగ్ హక్కు పొందిన వారి సంఖ్య ప్రోత్సహకరంగా ఉందని, వీరు సుమారు 19.48 లక్షల వరకూ ఉంటారని చెప్పారు. నవంబర్ 26వ తేదీతో అసెంబ్లీ గడువు ముగియనుందని ఈసీ వివరించిన నేపథ్యంలో అక్టోబర్లో ఎన్నికలు ఉంటాయని, రెండు విడతల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ప్రజల మనసుల్లో విషం నింపేందుకు బాబు కుట్ర

తాడేపల్లి:తిరుపతి లడ్డూపై చంద్రబాబు కుటిల రాజకీయాలను వైఎస్జగన్ బట్టబయలు చేశారని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సీపీ అధికార ప్రతినిధి మార్గాని భరత్ అన్నారు. శనివారం (సెప్టెంబర్28) తాడేపల్లి లోని వైఎస్ ఆర్సీపీ ఆఫీసులో నిర్వహించిన మీడియా సమావేశం లోభరత్ మాట్లాడారు. 'వెంకటేశ్వర స్వామిపై చంద్రబాబు చాలా పెద్ద నింద వేశారు.ఆ నిందారోపణలు పోగొట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సీపీ శ్రేణులు పూజలు చేశారు.జూన్ 12 నుంచి ఏఆర్ డెయిరీ నెయ్యి సప్లై చేసింది.జులై నెలలో వచ్చిన ట్యాంకర్లు వెనక్కి పంపించేశామని ఈవో శ్యామల రావు చెబుతున్నారు.ఎన్డీడీబీకి పంపించిన శాంపుల్స్ రిపోర్ట్ జూలై 23న వచ్చింది. నెయ్యిలో వెజిటబుల్ ఆయిల్ కలిసిందని ఈవోనే స్వయంగా చెప్పారు.జంతువుల కొవ్వు కలిసిందని తెలిసినప్పుడు సెప్టెంబర్ 2 వరకూ చంద్రబాబు ఎందుకు ఆగారు.చంద్రబాబు రెండు నెలలు ఆగి అబద్ధాలు చెప్పారు.చంద్రబాబు చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలు.నాలుగు నెయ్యి ట్యాంకర్లు వెనక్కి పంపించామని ఈవో చెబుతున్నారు. 2014-19 మధ్య 14సార్లు ట్యాంకర్లు వెనక్కి పంపించారు.2019-24 మధ్య 18సార్లు ట్యాంకర్లు వెనక్కి పంపించారు.చంద్రబాబుకు హిందుత్వం పట్ల హిందువుల పట్ల అసలు గౌరవం ఉందా.బూట్లు వేసుకుని శంకుస్థాపనలు చేశాడు.అదేనా హిందుత్వమంటే.వెయ్యి కాళ్ల మండపాన్ని చంద్రబాబు ఎందుకు కూల్చివేయించేశారు. చంద్రబాబు రాజకీయాలను బీజేపీ నేతలు గమనించాలి.సీఎం హోదాలో వైఎస్జగన్ ఐదేళ్లు పట్టువస్త్రాలు సమర్పించారు.పాదయాత్ర పూర్తయ్యాక కాలినడకన వెళ్లి తిరుమల దర్శనంచేసుకున్నారు.డిక్లరేషన్పై అప్పుడు చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదు.నెయ్యి నాణ్యత పై చంద్రబాబు తెలిసి మాట్లాడుతున్నారా..తెలియక మాట్లాడుతున్నారా. ఎన్డీబీబీ నుంచి వచ్చిన నివేదికను టీడీపీ కార్యాలయం నుంచి ఎందుకు విడుదల చేశారు.ఎన్డీబీబీనుంచి రిపోర్ట్ వచ్చిన తర్వాత సెకండ్ ఒపీనియన్ ఎందుకు తీసుకోలేదు.వైఎస్జగన్మోహన్రెడ్డి పర్యటనకు పర్మిషన్ లేదని మా పార్టీ నేతలకు నోటీసులిచ్చారు.చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టే సిట్ అధికారులు అమలు చేస్తారు. ప్రజల మనసులో చంద్రబాబు విషం నింపాలని ప్రయత్నం చేస్తున్నారు.ప్రాయశ్చిత్త దీక్ష ఎందుకు చేస్తారో పవన్ కు తెలుసా.చంద్రబాబు తప్పు చేశారు కాబట్టే పవన్ దీక్ష చేస్తున్నారా.బీజేపీ వాళ్లు ముందు చంద్రబాబుని ప్రశ్నించాలి'అని భరత్ డిమాండ్ చేశారు.



# కులగణనపై చర్చకు కారణం..

తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లపై చర్చ జరగడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఓ కారణం. ఓ వైపు అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ బీసీలను విస్మరిస్తూనే వస్తోంది. కానీ ఆయన మాత్రం బీసీలకు న్యాయం జరగాలంటూ పోరాడుతూనే ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పన, సమగ్ర కులగణనపై ప్రభుత్వం కీలక అడుగులు వేస్తూ ఉండడం మరింత ఆనందాన్ని ఇస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లను స్థానిక ఎన్నికల్లో అమలు చేయాలని బీసీ సంఘాలు గత కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. బీసీ గణాంకాలు, స్థానిక సంస్థల్లో బీసీ కోటా అమలు కోసం చైర్మన్, ముగ్గురు సభ్యులతో కూడిన బీసీ కమిషన్ను ప్రభుత్వం నియమించింది. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను వర్గీకరణ ద్వారా అమలు చేయాల్సిన అవసరం ఉందని బీసీ నేతలు అంటున్నారు. ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించిన మండల్ కమిషన్ సూచనలను కూడా ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకోవాలి.

### మోసపోతున్న బీసీలు..

తెలంగాణలో 23 శాతం బీసీ కోటా అమలు చేస్తున్నారు. దీంతో పంచాయతీ ఎన్నికల్లో కొన్నివేల మంది బీసీలు సర్పంచ్ స్థానాలను కోల్పోయారు. మున్సిపాలిటీలు, గ్రేటర్ మున్సిపాలిటీల్లో మాత్రం బీసీ కోటా 34 శాతంగా అమలు అవుతూ ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని బీసీ కులాలు డిమాండ్ చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల ముందు బీసీ కోటా 42 శాతానికి పెంచుతామని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అందులో భాగంగానే అడుగులు పడుతూ ఉన్నాయి. స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యం లేదు కాబట్టి 42 శాతం రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలు చేయాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం చేతుల్లో ఉంది.

### చోద్యం చూస్తున్న కేంద్ర ప్రభుత్వం!

బీసీ రిజర్వేషన్లపై న్యాయ సమస్యలను పరిష్కరించకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చోద్యం చూస్తూ వస్తోంది. బీజేపీ ప్రభుత్వం తమకు అవసరమైన అంశాల కోసం భారత రాజ్యాంగాన్ని సవరించడానికి సిద్ధంగా ఉంటుంది. కానీ బీసీల అవసరం కోసం మాత్రం సిద్ధంగా ఉండదు. బీసీ తరగతుల ప్రజలు సామాజికంగా, విద్యాపరంగా ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 15(4), 15(5),16(4) ప్రకారం బీసీ కులాలను సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులుగా గుర్తించారు. కానీ ఈ వెనుకబడిన తరగతులకు సరైన న్యాయం జరుగుతుందా? అనే విషయాన్ని ప్రభుత్వాలు పెద్ద మనసుతో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### బీసీలకు మోడీ వెన్నుపోటు..

మోడీ ప్రధాని అయిన తర్వాత 2019లో ఆధిపత్య కులాల పేదల కోసం 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఈడబ్ల్యూఎస్ అమలులోకి తెచ్చారు. అలాంటి ఆయన అనుకుంటే బీసీలకు న్యాయం చేయలేరా? తాను బీసీ అంటూ చెప్పుకునే మోడీ మాత్రం బీసీలకు అండగా నిలబడటానికి ముందుకు రాకపోవడం వెన్నుపోటు పొడవడమే అవుతుంది. దేశంలోని 90 శాతం సంపదకు యజమానులుగా కొనసాగుతున్న ఆధిపత్య కులాలకు రిజర్వేషన్లు ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం బీసీల కోసం మాత్రం అడ్డుపుల్ల వేస్తూనే ఉన్నాయి. మోడీ నిజంగా బీసీ అయితే బీసీల సంక్షేమానికి శ్రీకారం చుట్టాలి. లేదంటే ఆయన పార్టీ రాజకీయ భవితవ్యాన్ని బీసీలు శాసించగలరు.

### పార్టీలకతీతంగా పోరాడాలి!

బీసీ రిజర్వేషన్ల విషయంలో జరుగుతున్న పోట్లాటలు సరైనవేనా అనే ప్రశ్నలు కూడా వేసుకోవాల్సి ఉంది. ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి పోరాటం చేయాలి. పార్టీలు బీసీలను ఓట్లుగానే చూశాయి తప్ప రాజ్యాధికారంలో స్థానం ఇవ్వలేదు. తక్కువ శాతం ఉన్న వారే ఆ పదవులను అనుభవిస్తూ వస్తున్నారు. బడుగు, బలహీనవర్గాల ప్రాతినిధ్యం పెరగాలంటే ఏమి చేయాలి అనే విషయమై ఆలోచించాలి. బీసీ కులాలన్నీ సంఘటితం కావాల్సిన సమయం వచ్చింది. రాష్ట్రంలో బీసీలకు మంచి జరుగుతుందనే ఆశ ఉన్నా.. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అనే భయం వెంటాడుతూనే ఉంది. ప్రభుత్వాలు అనుకుంటే బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం కష్టమేమీ కాదనే విషయాన్ని కూడా గుర్తించాలి. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు సహా బీసీలకు సంబంధించిన సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం సరైన చర్యలే తీసుకుంటూ ఉంది. కానీ కాస్త వేగంగా ముందుకు వెళ్లాలని కోరుతూ ఉన్నాం. సమగ్ర కులగణన, రిజర్వేషన్ల పెంపునకు చట్టపరంగా ఉన్న సమస్యలపై సందేహాలను నివృత్తి చేయాలి.

### రాహుల్ హామీని పార్టీ నెరవేర్చాలి!

పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఈ దేశంలో కులగణనను చేపట్టి తీరుతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టించారు. కులగణన లెక్కల ఆధారంగా ఆయా కులాలకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారు. దేశంలోని మెజారిటీ ప్రజలకు న్యాయం చేసేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలను తప్పకుండా అభినందించాల్సిందే. మరీ ముఖ్యంగా ఆయన మాటలను దేశ ప్రజలు నమ్మాలంటే మాత్రం కాంగ్రెస్ పాలిత ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లను తప్పక అమలు చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ఇప్పటికే ప్రకటించడం శుభసూచకం. బీసీలకు అండగా ఉంటామంటూ ఆయన చెప్పిన మాటలు రాష్ట్రంలోని బీసీ నేతలకు ఊరట కలిగిస్తూ ఉన్నాయని మాత్రం చెప్పగలం.



## సర్జికల్ స్ట్రైక్స్‌తో ఉగ్రవాదానికి బుద్ధి చెప్పాం



న్యూఢిల్లీ: ఉగ్రవాదం మార్గదర్శకులకు సర్జికల్ స్ట్రైక్స్‌తో బుద్ధి చెప్పామని ప్రధాని మోడీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో మూడో విడతలో జరిగే నియోజకవర్గాల్లో ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్జికల్ స్ట్రైక్స్‌తో శత్రుదేశాలకు భయం పుట్టించామని.. మళ్లీ ఏదైనా దుశ్చర్యకు పాల్పడితే దెబ్బలు తగులుతాయని అర్థం చేసుకున్నారని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. 2016లో సర్జికల్ స్ట్రైక్‌తో శత్రు భూభాగంలో దాడి చేయగల కొత్త భారత్‌ను ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని ప్రధాని శనివారం అన్నారు. 2016, సెప్టెంబర్ 18న జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా సర్జికల్ స్ట్రైక్స్ జరిగినట్లు గుర్తుచేవారు. ఈ చర్యతో శత్రు దేశం భయపడిందన్నారు. ఏదైనా తీవ్రమైన పని చేస్తే.. భారత్ దెబ్బ తట్టుకోలేమని శత్రు దేశం భావించిందని తెలిపారు. సర్జికల్ స్ట్రైక్స్ జరిగినట్లుగా రుజువు కావాలని కోరినందుకు కాంగ్రెస్‌ను ప్రజలు ఎప్పటికీ క్షమించలేరని ప్రధాని అన్నారు. జమ్మూకాశ్మీర్ ప్రజలు ఎన్‌సీ, పీడీపీ, కాంగ్రెస్ కుటుంబాలతో విసిగిపోయారన్నారు. ఇక్కడ ప్రజలు అవినీతి పార్టీలను కోరుకోవని చెప్పారు. ప్రజలు శాంతిని కోరుకుంటున్నారన తెలిపారు. పిల్లల మంచి భవిష్యత్ కోసం బీజేపీని గెలిపించాలని కోరారు. రెండు దశల్లో జరిగిన పోలింగ్‌లో బీజేపీకే ఓటు వేశారన్నారు. భారీ మెజార్టీతో బీజేపీ గెలవబోతుందని స్పష్టం చేశారు. అక్టోబర్ 12 విజయదశమి ఘనంగా జరుపుకోవాలంటే బీజేపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జమ్మూ ప్రాంతంలోని ప్రజలపై ఉన్న చారిత్రక వివక్షను తొలగించేందుకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు. బీజేపీ పాలనలో జమ్మూకాశ్మీర్ ఎంతగానో అభివృద్ధి చెందిందని వెల్లడించారు. అక్టోబర్ 1న ఓటింగ్ జరగనున్న జమ్మూ, సాంబా, కథువా, ఉధంపూర్ జిల్లాల్లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న 24 మంది బీజేపీ అభ్యర్థులు వేదికపై ఉన్నారు. జమ్మూకాశ్మీర్ అభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని మోడీ విజ్ఞప్తి చేశారు. జమ్మూ జిల్లాలో 11, కథువాలో 6, సాంబా 3, ఉధంపూర్‌లో 4 సీట్లు ఉన్నాయి. ఈ నియోజక వర్గాలకు మూడో దశలో ఓటింగ్ జరగనుంది. చివరి దశ అక్టోబర్ 1న జరగనుంది. కౌంటింగ్ అక్టోబర్ 8న జరగనుంది. జమ్మూకాశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.

## కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల.. ప్రజలపై ఉచిత వరాల జల్లులు



న్యూఢిల్లీ: హర్యానా ప్రజలపై కాంగ్రెస్ వరాల జల్లు కురిపించింది. ఉచిత విద్యుత్, ఉచిత వైద్యం, మహిళలకు ఆర్థిక సాయం, రైతులకు ఎంఎస్‌పీ హామీ, కుల గణన వంటి వాగ్దానాలు ఇచ్చింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, కేసీ.వేణుగోపాల్, కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హుడా, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, హర్యానా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఉదయ్ భాన్ సమక్షంలో మేనిఫెస్టోను విడుదల చేశారు. 90 అసెంబ్లీ స్థానాలు కలిగి ఉన్న హర్యానాలో అక్టోబర్ 5న పోలింగ్ జరగనుంది. ఇప్పటికే ఆయా పార్టీలు ఉధృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇక అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఉచిత హామీలతో శనివారం భారీ మేనిఫెస్టో విడుదల చేసింది.

### హామీలు ఇవే..

ప్రతి కుటుంబానికి 300 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం,18-60 ఏళ్ల మహిళలకు రూ.2000 ఆర్థిక సాయం,రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేత,రైతులకు (ఎంఎస్‌పీ) పంటలకు కనీస మద్దతు ధర హామీ,తక్షణ నష్టపరిహారం కోసం చట్టపరమైన హామీ,రైతు కమిషన్ ఏర్పాటు.. డీజిల్‌పై రాయితీ,పేదలకు 200 గజాల స్థలంలో డబుల్ బెడ్రూమ్ ఇల్లు,కులాల వారీగా సర్వే నిర్వహిస్తామని హామీ,క్రీమీ లేయర్ పరిమితి రూ. 10 లక్షలకు పెంపు,యువతకు 2 లక్షల పర్మినెంట్ ఉద్యోగాలు,

### రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దుతామని హామీ

కేంద్రానికి విరుద్ధంగా పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించేందుకు బుధప పెన్షన్, దివ్యాంగ్ పెన్షన్ మరియు విధ్వా పెన్షన్ కింద సీనియర్ సిటిజన్లు, వికలాంగులు మరియు వితంతువులకు వరుసగా రూ. 6000 ఇస్తామని పార్టీ హామీ ఇచ్చింది. హామీలు అమలు చేసి తీరుతామని కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో అక్టోబర్ 5న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం అక్టోబర్ 8న విడుదల కానున్నాయి. 2019లో బీజేపీ 40 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్ 30 సీట్లు గెలుచుకుంది. ఈసారి ఎలాగైనా అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇక భారత రెజ్లర్ వినేష్ ఫోగట్ జులానా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నారు.

## హైడ్రా భయంతో మహిళ ఆత్మహత్య: రంగనాథ్ ఏమన్నారంటే?




హైదరాబాద్ కూకట్‌పల్లిలోని యాదవబస్తీలో తమ కూతుళ్ల ఇళ్లను హైడ్రా కూల్చుతుందనే భయంతో గుర్రంపల్లి బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళితే.. గుర్రంపల్లి శివయ్య, బుచ్చమ్మ దంపతులకు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. శివయ్య దంపతులు వారికి పెళ్లిళ్లు చేసి కట్నంగా తలో ఇంటిని రాసి ఇచ్చారు. కాగా, చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన ఇళ్లను హైడ్రా కూల్చివేస్తున్న విషయం తెలిసిందే. అయితే, తమ బిడ్డలకు ఇచ్చిన ఇళ్లు కూడా కూల్చివేస్తారనే మనస్తాపంతో బుచ్చమ్మ బలవన్మరణానికి పాల్పడినట్లు తెలిసింది. అంతకుముందు కూతుర్లు తమ ఇళ్లను హైడ్రా కూల్చేవేసే ప్రమాదం ఉందని బుచ్చమ్మతో వాపోయినట్లు సమాచారం. బుచ్చమ్మ ఆత్మహత్య ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా ఎవరికీ నోటీసులు ఇవ్వలేదన్నారు. బుచ్చమ్మ ఆత్మహత్యపై కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడినట్లు తెలిపారు. శివయ్య దంపతులు కూతుర్లకు రాసిచ్చిన ఇళ్లు కూకట్ పల్లి చెరువుకు సమీపంలోనే ఉన్నప్పటికీ.. ఎఫ్‌టీఎల్ పరిధికి దూరంగా ఉన్నాయని రంగనాథ్ వెల్లడించారు. కూల్చివేతల్లో భాగంగా తమ ఇళ్లను కూలుస్తారనే భయంతో వారి కూతుర్లు బుచ్చమ్మను ప్రశ్నించారు. దీంతో మనస్తాపానికి గురైన బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. ఈ ఘటనతో హైడ్రాకు సంబంధం లేదన్నారు. హైడ్రా గురించి మీడియాలో గానీ, సోషల్ మీడియాలో గానీ భయాలు పుట్టించవద్దని కమిషనర్ రంగనాథ్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కూల్చివేతలను హైడ్రాకు ఆపాదిస్తున్నారని అన్నారు. కూల్చివేతలకు సంబంధించి మూసీ పరిధిలో చేపట్టిన ఏ సర్వేలోనూ హైడ్రా భాగం కాలేదని స్పష్టం చేశారు. మూసీ నదిలో శనివారం భారీగా ఇళ్లు కూల్చివేయబోతున్నట్లు నకిలీ వార్తలు విపరీతంగా ప్రచారం అవుతున్నాయన్నారు. కొన్ని సోషల్ మీడియా ఛానళ్లు ప్రత్యేక ఎజెండాతో హైడ్రాపై అవాస్తవమైన, నకిలీ వార్తలను ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని మీడియా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కమిషనర్ రంగనాథ్ కోరారు. హైడ్రా కూల్చివేతల గురించి అనవసర భయాలు వద్దని ప్రజలకు సూచించారు. పేదలు, మధ్య తరగతి ప్రజలు కూల్చివేతల వల్ల ఇబ్బందులు పడవద్దని, దీనికి సంబంధించి ప్రభుత్వం ఖచ్చితమైన సూచనలు జారీ చేసిందని రంగనాథ్ వివరించారు. మరోవైపు, తాము నివాసం ఉండే ఇళ్లను కూల్చడంతో తాము రోడ్డుపైకి రావాల్సి వచ్చిందంటూ కొందరు హైడ్రా బాధితులు ఆందోళనలకు దిగుతుండటం గమనార్హం.

# పొరుగు దేశాలకు ప్రథమ ప్రాధాన్యమేదీ



మన ఇరుగు పొరుగు దేశాలలో ఒకటైన చైనాతో మనకు 3,448 కిలోమీటర్ల పొడవైన సరిహద్దు ఉన్నది. అయినా చైనాను మన దేశంలో ఎందుకనో ఎవరూ ఒక పొరుగు దేశంగా భావించరు. ఆశ్చర్యకరమైన విషయమిది. మరో రెండు పొరుగు దేశాలు పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో కూడా మన పొలిమేరలు చాలా దీర్ఘమైనవి. పశ్చిమాన పాక్‌తో ఉన్న సరిహద్దు (3,310 కిలోమీటర్లు), తూర్పున బంగ్లాదేశ్‌తో ఉన్న సరిహద్దు (4,096 కిలోమీటర్లు) పొడవునా పూర్తిగా కంచె నిర్మించుకున్నాం. భారత్, నేపాల్‌లు 'తెరిచిన సరిహద్దు' (ఓపెన్ బోర్డర్) విధానాన్ని అనుసరిస్తున్నాయి. అడపాతడపా ఏవో కొన్ని కీచులాటలు మినహా ఉభయ దేశాల మధ్య వస్తు సేవల రవాణా, ప్రజల నిర్నిబంధ రాకపోకలకు ఆ స్వేచ్ఛా సరిహద్దు విధానం ఇతోధికంగా తోడ్పడుతోంది. చిన్న దేశమైన భూటాన్‌తో మనకు 578 కిలోమీటర్ల సరిహద్దు ఉన్నది. మనకు వ్యూహాత్మక ప్రాధాన్యమున్న భౌగోళిక నెలవులో ఉన్న పొరుగు దేశం భూటాన్. ఆ చిన్న దేశంతో స్నేహ సంబంధాలకు న్యూఢిల్లీ అమిత ప్రాధాన్యమిస్తోంది. శ్రీలంక ఒక సన్నని జలసంధితో భారత భూభాగం నుంచి వేరుపడి ఉంది చారిత్రక, సాంస్కృతిక కారణాల రీత్యా మనకు ఎంతో ప్రాధాన్యమున్న దేశమది. అయినప్పటికీ ఈ పొరుగు దేశం నుంచి కూడా మనకు తరచు సమస్యలు ఏర్పడుతూనే ఉన్నాయి. మాల్దీవులు కొంచెం దూరంగా ఉన్న పొరుగు దేశం. ఆ దేశ విధానాలపై చైనా ప్రభావం పెరుగుతున్నప్పటికీ మాల్దీవులతో మంచి సంబంధాలు నెరపడానికి మనం ప్రయత్నిస్తున్నాం. 1988లో మాల్దీవులలో అధికారాన్ని కబళించడానికి ఒక సైనిక ముఠా చేసిన ప్రయత్నాలను మనం విఫలం చేశాం. ఇప్పుడు ఆ 'ఆపరేషన్ కాక్టస్'ను గుర్తు చేసుకునేవారు భారత్‌లో ఎవరైనా ఉన్నారా అనేది నాకు సందేహమే. ఇరుగు పొరుగు దేశాలలో మనకు చాలా చిన్న సరిహద్దు ఉన్న దేశం ఆఫ్ఘనిస్తాన్. కేవలం 106 కిలోమీటర్లు మాత్రమే ఉన్న సరిహద్దు అది. సరే ఆ దేశంతో మన సంబంధాలు వసంత కాలంలో వర్ధిల్లితే హేమంత రుతువులో క్షీణించిపోవడం అనేక దశబ్దాలుగా ఒక పరిపాటిగా ఉన్నది. చైనా మినహా ఇతర పొరుగు దేశాలన్నీ దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం (సార్క్)లో సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. ఈ పొరుగు దేశాల పట్ల భారత్ ఎలా వ్యవహరిస్తోంది? ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014లో అధికారంలోకి రాగానే తన అలవాటు ప్రకారం శబ్ద పటాటోపంతో తమ విదేశాంగ విధానం లక్ష్యం 'నైబర్‌హుడ్ ఫస్ట్' (పొరుగు దేశాలకు మొదటి ప్రాధాన్యత)గా ప్రకటించారు. ఇరుగు పొరుగున ఉన్న దేశాల పట్ల ప్రధానమంత్రి వ్యక్తిగత శ్రద్ధ ఎంత ప్రగాఢమైనదో తెలుసుకోవాలని కుతూహల పడుతున్నాను. సార్క్ సభ్య దేశాలలో నరేంద్ర మోదీ చివరిసారి ఎప్పుడు పర్యటించారు? 'పిఎమ్ ఇండియా' వెబ్ సైట్‌లో ఆ వివరాలను కనుగొన్నాను: 2024 మార్చిలో భూటాన్, 2022 మేలో నేపాల్, 2021 మార్చిలో బంగ్లాదేశ్, 2019 జూన్‌లో మాల్దీవులు, 2019 జూన్‌లో శ్రీలంక, 2016 జూన్‌లో ఆఫ్ఘనిస్తాన్, 2015 డిసెంబర్‌లో పాకిస్థాన్‌ను నరేంద్ర మోదీ చివరిసారి అధికారికంగా సందర్శించారు. గత పది సంవత్సరాలలో మోదీ ఐదు సార్లు నేపాల్‌ను, మూడు సార్లు భూటాన్‌ను, మూడు సార్లు శ్రీలంకను, రెండు పర్యాయాలు బంగ్లాదేశ్ ను, రెండు సార్లు మాల్దీవులును, రెండు సార్లు ఆఫ్ఘాన్‌ను, ఒకసారి పాకిస్థాన్‌ను సందర్శించారని కూడా ఆ వెబ్ సైట్ ప్రకారం తెలుసుకున్నాను. నరేంద్ర మోదీ గత పదేళ్లలో మొత్తం 82 విదేశీపర్యటనలు చేశారు. ఆ పర్యటనల్లో భాగమే ఇరుగు పొరుగు దేశాలకు ఈ 18 సందర్శనలు. 2024లో భూటాన్‌లో ఒకరోజు పర్యటన మినహా మరే ఇతర పొరుగు దేశంలోనూ ఆయన రెండు సంవత్సరాలకు పైగా పర్యటించనే లేదు! 18వ సార్క్ శిఖరాగ్ర సదస్సు 2014లో నేపాల్ రాజధాని ఖాట్మండ్‌లో జరిగింది. 19వ సార్క్ శిఖరాగ్రం నవంబర్ 2016లో పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరగవలసి ఉంది. అయితే భారత్ ఆ శిఖరాగ్ర సదస్సును బాయ్‌కాట్ చేసింది. భారత్‌ను అనుసరించి మరో నాలుగు దేశాలు కూడా ఆ శిఖరాగ్రానికి హాజరు కాలేదు. దరిమిలా సార్క్ శిఖరాగ్ర సదస్సు జరగనే లేదు. సార్క్ 'ఒక సంపూర్ణ వైఫల్యం' అని జస్వంత్ సింగ్ (వాజపేయి ప్రభుత్వంలో విదేశాంగ మంత్రి) అభివర్ణించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం కూడా సార్క్‌పై జస్వంత్ మాటే తుది మాటగా అంగీకరించింది. ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత నరేంద్ర మోదీ 2015- జూన్, 2018 మధ్య చైనాలో ఐదుసార్లు పర్యటించారు. మియన్మార్‌ను రెండు సార్లు, మారిషస్‌ను ఒక పర్యాయం సందర్శించారు. చైనా తన చేతలతో మోదీకి కోపం తెప్పించింది. చైనాకు దీటుగా మోదీ ప్రతిస్పందించలేక పోయారు. విశ్వసనీయ వర్గాల ప్రకారం మోదీ నిస్పహాయుడై పోయారు. సరిహద్దుల్లో ఎదురెదురుగా మొహరించిన సైనిక దళాల ఉపసంహరణ విషయమై చర్చలకు చైనానే ఎజెండాను నిర్దేశిస్తోంది. ఆ చర్చలు పదే పదే జరుగుతూనే ఉన్నాయి. అయినా సత్ఫలితాలు ఎండమావులుగా ఉన్నాయి. వాస్తవాధీన రేఖ వెంబడి తన సైనిక దళాల మొహరింపును చైనా ఇతోధికంగా పెంచింది. సరిహద్దు ప్రాంతాలలో రోడ్లు వేస్తోంది, వంతెనలు నిర్మిస్తోంది, జనావాసాలను ఏర్పాటు చేస్తోంది, ఆయుధాల నిల్వకు భారీ వసతులను అభివృద్ధి పరుస్తోంది. ఇరుగు పొరుగు దేశాల పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించినందుకు మనం భారీ మూల్యమే చెల్లించాము నేపాల్‌లో ప్రభుత్వం మారగలదని మనం ఊహించలేక పోయాం. కె.పి.శర్మ ఓలి మళ్లీ ప్రధానమంత్రి అయ్యారు. షేక్ హసీనా ఉన్న పాటున బంగ్లాదేశ్ నుంచి శరణార్థిగా భారత్‌కు రావలసి వస్తుందనే విపత్కర పరిస్థితిని ముందే పసిగట్టడంలో మనం పూర్తిగా విఫలమయ్యాం. రానిల్ విక్రమసింఘెకు ఎనలేని ప్రాధాన్యమిచ్చాం. అనూర దిస్సనాయకెను ఉపేక్షించాం. ఇప్పుడు దిస్సనాయకె 42.3 శాతం ఓట్లతో శ్రీలంక అధ్యక్ష పీఠం అధిష్ఠించారు. మాల్దీవుల అధ్యక్షుడుగా ఎన్నికైన మొహమ్మద్ మయిజ్జు తొలి చర్య తమ దేశంలోని భారతీయ సైనిక సలహాదారులను వెనక్కి వెళ్లిపొమ్మని ఆదేశించడమే. ఇక పాకిస్థాన్ విషయానికి వస్తే మోదీ ప్రభుత్వం విధానాలను దేశీయ రాజకీయ పరిస్థితులు ప్రభావితం చేస్తున్నాయనే అభిప్రాయం కలుగుతోంది. చెప్పవచ్చిన దేమిటంటే దక్షిణాసియాలో భారత్ ప్రభావ ప్రాబల్యాలు అంతకంతకూ తగ్గి పోతున్నాయి. ఇది మనం స్వయంగా కొనితెచ్చుకున్న దుస్థితి. ప్రపంచ వ్యవహారాలలో భారత్‌కు శాంతి నిర్మాతగా ప్రతిష్ఠ సమకూర్చేందుకు మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం ఆరాటపడుతోంది. రష్యా, ఉక్రెయిన్, అమెరికా, ఫ్రాన్స్ తదితర దేశాల నాయకులతో మోదీ తరచు సమావేశమవడం, మోదీ సర్కార్ శాంతి సాధన ప్రయత్నాలకు తార్కాణాలు కనిపిస్తున్నాయి. ప్రపంచ శాంతిని కాపాడేందుకు మోదీ కృషి సఫలం కావాలని కోరుకుంటున్నాం. అయితే పొరుగు దేశాలకు మొదటి ప్రాధాన్యం అనే విధానం వాస్తవంగా పొరుగు దేశాలకు చివరి ప్రాధాన్యం మాత్రమే ఇస్తుందని, భారత్ పట్ల ఆ దేశాల స్నేహశీలత, సుహృద్భావాన్ని అంతకంతకూ క్షీణింపజేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నిష్కర్షగా చెప్పక తప్పడం లేదు. ఈ ఏడాది మార్చిలో భూటాన్‌లో ఒకరోజు పర్యటన మినహా మరే ఇతర పొరుగు దేశంలోనూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు సంవత్సరాలకు పైగా పర్యటించనే లేదు! దక్షిణాసియాలో భారత్ ప్రభావ ప్రాబల్యాలు అంతకంతకూ తగ్గి పోతున్నాయి. ఇది మనం స్వయంగా కొనితెచ్చుకున్న దుస్థితి. మోదీ సర్కార్ నైబర్ హుడ్ ఫస్ట్ విధానం వాస్తవంగా పొరుగు దేశాలకు చివరి ప్రాధాన్యాన్ని మాత్రమే ఇస్తూ భారత్ పట్ల ఆ దేశాల స్నేహశీలత, సుహృద్భావాన్ని క్షీణింపజేసింది.

# విద్యార్థిలోకపు పోరుపతాక




విద్యార్థి ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది పీడీఎస్‌యు చరిత్ర. ఎన్నో పోరాటాలనూ, సమరశీలతనూ, త్యాగాలనూ, రాజకీయ పనిరీతిని తనలో ఇముడ్చుకుని తెలుగు నేలను ముఖ్యంగా విద్యార్థి సమాజాన్ని చలింప చేసినది. జ్వలింప చేసినది పీడీఎస్‌యు. 1974 అక్టోబర్ 12, 13 తేదీలలో మొదటి మహాసభలో పీడీఎస్‌యుగా నిర్మాణాన్ని సంతరింపచేసుకున్న ఆ సంస్థకు 2024 అక్టోబర్‌కు 50 ఏండ్లు నిండాయి. ఒక విద్యార్థి సంఘం, అందునా పోరాటాల చరిత్ర, విప్లవోద్యమ దృక్పథం గల సంస్థ ఇంతకాలం కాలానికి ఎదురీదుతూ నిలబడటం అరుదైన సందర్భమే. ఈ సందర్భంగా ఈ సంస్థలో కృషి చేసినవారు, అమరులైన వారు వారి జీవిత మధురిమలను ఉద్యమంలోనే చవిచూశారు. త్యాగాలతో పునీతమైన ఆ చరిత్రను మననం చేసుకోవడానికి 2024 సెప్టెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీలోని టాగూర్ ఆడిటోరియంలో పీడీఎస్‌యు స్వర్ణోత్సవం జరుపుకుంటున్నది. ఆ 50 వసంతాల పోరాట స్ఫూర్తిని ఈ సందర్భంగా మననం చేసుకోవడం ఎంతో సముచితం. అవసరం కూడా. 1960వ దశకం ప్రపంచంలో, ముఖ్యంగా భారత దేశంలో అల్లకల్లోలంగా నడిచింది. అధిక ధరలు, నిరుద్యోగం, పనిభారం, రుణభారం, ఆశ్రిత పక్షపాతం, నిరంకుశత్వం ఇవన్నీ సమాజాన్ని పట్టి పీడించాయి. అస్వతంత్రత పెద్ద ఎత్తున కొనసాగింది. ఈ నేపథ్యంలోనే 1968లో ఫ్రాన్స్‌లో డీగాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమం ప్రజ్వరిల్లింది. అది భద్రత కోసం, ప్రజాస్వామ్యం కోసం నినదించింది. ఈ పోరాటం ప్రపంచవ్యాప్తంగా దాని ప్రభావాన్ని ప్రసరింప చేసింది. భారతదేశ విద్యార్థి లోకంపై కూడా ఆ ప్రభావం పడింది. ఆ క్రమంలోనే అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వియత్నాం ప్రజలు, విద్యార్థులు చేసిన దేశభక్తియుత గెరిల్లా పోరాటం, పుస్తకాలు వదిలేసి విద్యార్థులు సైతం నేల మాళిగల్లోకి దూరి చేసిన గెరిల్లా పోరాటం ఉత్తేజాన్ని కలిగించింది. మరోవైపు చేగువేరా సాహసాలు, క్యూబా విముక్తి తరువాత లాటిన్ అమెరికాలో విప్లవం కోసం ఆయన చేసిన త్యాగాలు చెరగని ముద్రను వేశాయి. ఈ సందర్భంలోనే నక్సల్బరీ, శ్రీకాకుళ గోదావరిలోయ ప్రజల పోరాటాలు, సాయుధ సంఘర్షణలు తెలుగు సీమను పులకింపచేశాయి. ఈ సందర్భంలోనే ఉస్మానియా యూనివర్సిటీలో ఎమ్మెస్సీ న్యూక్లియర్ ఫిజిక్స్ చదువుతూ, గోల్డ్‌మెడల్ సాధించిన జార్జిరెడ్డిని సమాజ చింతకుడిగా రూపుదిద్దుకోవడానికి ప్రేరణ అయ్యాయి. యూనివర్సిటీలోని ర్యాగింగ్, ఆశ్రిత పక్షపాతం, హాస్టల్స్‌లో సౌకర్యాల లేమి, మెస్‌లో దందాలు, అధికారుల ఆగడాలు, గ్రామీణ విద్యార్థుల పట్ల జరిగే అవహేళన ఇవన్నీ కదిలించాయి. ఈ సమస్యలన్నీ జార్జిని పోరాట వీరునిగా మలిచాయి. ఆ క్రమంలోనే నీలం రామచంద్రయ్య (ఉపాధ్యాయ ఎమ్మెల్సీ) సహచర్యంతో రాజకీయ నిర్మాణ పరిణతి పొంది జార్జిరెడ్డి రాజకీయ, నిర్మాణ దక్షకుడయ్యాడు. విద్యార్థులకు సమరశీల పోరాట వేదిక వుండాలని భావించి, సహచరులను సమన్వయ పరిచి పీడీఎస్ అనే సంస్థను స్థాపించాడు. అది యూనివర్సిటీలో విద్యార్థుల పోరాట పతాకగా మారింది. మతోన్మాదులకూ, ఛాందసవాదులకూ సింహస్వప్నంగా మారింది. ఎన్నో పోరాటాలు చేసి, ఎన్నెన్నో విజయాలు సాధించింది. ఈ ఫలితాలను మింగలేని మతోన్మాద మూకలు 1972 ఏప్రిల్ 14న జార్జిని కత్తులతో పొడిచి హత్య చేశారు. ఈ పోరాటాల క్రమంలో 1975 జూన్ నుంచి 1977 మార్చి వరకు ఎమర్జెన్సీ నియంతృత్వాన్ని ఎదుర్కొన్నది. రహస్యంలోకి నాయకత్వం పోవాల్సి వచ్చింది. సంస్థ కార్యకలాపాలకు, ఉద్యమాలకు బ్రేకు పడింది. ఎమర్జెన్సీ ఎత్తివేసిన తరువాత తిరిగి పునర్నిర్మాణం జరిగింది. మిగిలిన వారు, ఉద్యమబాట పట్ల ఆసక్తి వున్న వారితో కార్యక్రమాలు, నిర్మాణ రూపం ఆరంభించారు. అనతి కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా పీడీఎస్‌యు బలమైన సంస్థగా ఎదిగింది. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో సౌకర్యాల కోసం, వారిని గౌరవంగా చూడాలనే అంశంపై ఎన్నో పోరాటాలు చేసి, విజయాలు సాధించింది. మహిళలకు, విద్యార్థినులకు సమాన హక్కుల కోసం నినదించింది. ర్యాగింగ్‌పై కన్నెర్ర చేసింది. వివిధ కళాశాలల్లో గూండాగిరి, రౌడీ గ్యాంగ్‌లపై పోరాడి, వారి కీళ్ళు విరిచింది. కళాశాల సీట్లు పెంచాలని, సౌకర్యాలు మెరుగుపరచాలని, అధ్యాపకుల నియామకం కోసం ఎన్నో పోరాటాలు చేసింది. నిరుద్యోగం, అధిక ధరలను నిరసించింది. నిర్బంధాల శిబిరాల నుంచి, ఆంక్షల చట్రాల నుంచి, ఛాంధసభావాల నుంచి, అభివృద్ధి నిరోధకత్వం నుంచి దాడులను, ఉక్కు చట్రాలను ఎదుర్కొని 5 దశాబ్దాలుగా పీడీఎస్‌యు పురోగమిస్తున్నది. ఈ క్రమంలోనే 1972-73 లో డీఎస్‌గా, 1974లో ఆర్ఎస్‌యుగా, 1984 నుంచి 2013 దాకా మరో రెండు మూడు విభజనలను ఎదుర్కొని సైతం తన సిద్ధాంత, రాజకీయ, నిర్మాణ, పోరాట కృషిని కొనసాగిస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి లోకపు పోరు పతాకగా నిశ్చలంగా నిలబడింది.

# ఎస్‌యూవీ.. కూపే అవతార్!



### కారు ప్రియుల కోసం కంపెనీల కొత్త మంత్రం
### మార్కెట్లోకి ఎస్‌యూవీ కూపే మోడల్స్..
### టాటా కర్వ్, సిట్రాన్ బసాల్ట్ ఎంట్రీ...
### అదే బాటలో మహీంద్రా, ఫోక్స్‌వ్యాగన్, రెనో...

కుర్ర'కారు' టాప్‌గేర్‌లో దూసుకెళ్తున్న స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్స్ (ఎస్‌యూవీ).. ఆటోమొబైల్ కంపెనీలకు కూడా గత కొన్నేళ్లుగా కాసులు కురిపిస్తున్నాయ్. అయితే, కస్టమర్ల మారుతున్న అభిరుచులకు అనుగుణంగా ఈ ఎస్‌యూవీల షేపు, స్టయిల్, డిజైన్‌లో శరవేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. 'ఎస్‌యూవీ కూపే' పేరుతో కొత్త సెగ్మెంట్‌నుక్రియేట్ చేయడం ద్వారా అమ్మకాల గేరు మార్చేందుకు పోటీ పడుతున్నాయి వాహన దిగ్గజాలు. దేశంలో అమ్ముడవుతున్న కార్లలో దాదాపు 55 శాతం వాటా ఎస్‌యూవీలదే కావడం వాటి క్రేజ్‌కు నిదర్శనం. అయితే, కొద్ది నెలలుగా డిమాండ్ కాస్త మందగించడంతో సరికొత్త లుక్‌తో ఆకట్టుకునేందుకు వాహన కంపెనీలు వాటికి కొత్తదనాన్ని జోడిస్తున్నాయి. మిడ్‌సైజ్ ఎస్‌యూవీ విభాగంలో ఎస్‌యూవీ కూపేలు ఇప్పుడు నయా ట్రెండ్. టాటా మోటార్స్ 'కర్వ్' ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కూపేను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇందులోనే తాజాగా పెట్రోల్, డీజిల్ మోడల్‌ను కూడా తెచ్చింది. ఇక ఫ్రెంచ్ ఆటో దిగ్గజం సిట్రాన్ ఎస్‌యూవీ కూపే 'బసాల్ట్'ను బరిలోకి దించింది. దీని రేటు, డిజైన్ కూడా ఊరించేలా ఉంది. త్వరలోనే మహీంద్రా తన పాపులర్ మోడల్ ఎక్స్‌యూవీ 700లో కూపే మోడల్‌ను విడుదల చేసే సన్నాహాల్లో ఉన్నట్లు టాక్. మహీంద్రా ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కూపే కూడా క్యూలో ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా మార్కెట్లోకి వచ్చిన టాటా, సిట్రాన్ కూపే ఎస్‌యూవీలకు కస్టమర్ల రెస్పాన్స్ అదిరిపోవడంతో ఇతర కంపెనీలూ ఈ సెగ్మెంట్‌పై ఫోకస్ పెంచాయి. ఫోక్స్‌వ్యాగన్, రెనో సైతం భారత్ మార్కెట్ కోసం కూపే ఎస్‌వీయూలను రెడీ చేస్తున్నాయట! ప్రీమియం లుక్, లగ్జరీ కార్లతో పోలిస్తే చాలా తక్కువ ధరల్లో కూపే మోడల్‌ను కోరుకునే వారిని ఈ ఎస్‌యూవీ కూపేలతో టార్గెట్ చేయాలనేది కార్ల కంపెనీల ప్లాన్.

### అమ్మకాల్లో వాటిదే హవా...

ఇప్పుడు ఎక్కడ చూసినా ఎస్‌యూవీల హవాయే నడుస్తోంది. హైఎండ్ లగ్జరీ ఎస్‌వీయూల రేటు భారీగా ఉండటంతో కస్టమర్లకు అదే లుక్కు, ఫీచర్లతో రూ. 10-20 లక్షల ధరలో దొరుకుతున్న కాంపాక్ట్ ఎస్‌యూవీలకు ఫుల్ గిరాకీ ఉంటోంది. ఈ మిడ్‌సైజ్ ఎస్‌యూవీ సెగ్మెంట్లో హ్యుందాయ్ క్రెటా, మారుతీ గ్రాండ్ విటారా, టయోటా హైరైడర్, కియా సెల్టోస్, ఫోక్స్‌వ్యాగన్ టైగున్, హెూండా ఎలివేట్, స్కోడా కుషక్, ఎంజీ ఆస్టర్, సిట్రాన్ సీ3 ఎయిర్‌క్రాస్ వంటివి హాట్ కేకుల్లా సేల్ అవుతున్నాయి. మరోపక్క, చిన్నకారు కొనే యోచనలో ఉన్నవారిని సైతం ఊరించే విధంగా రూ. 10 లక్షల స్థాయిలో సబ్‌కాంపాక్ట్ ఎస్‌యూవీలను తీసుకొచ్చి మార్కెట్‌ను విస్తరించాయి కార్ల కంపెనీలు. మారుతీ బ్రెజా, టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ, కియా సోనెట్, హ్యుందాయ్ వెన్యూ, నిస్సాన్ మాగ్నైట్, రెనో కైగర్, టాటా పంచ్, హ్యుందాయ్ ఎక్స్‌టర్, టయోటా టైసర్ వంటివి సబ్‌కాంపాక్ట్ సెగ్మెంట్లో బాగా అమ్ముడవుతున్న మోడల్స్. గత రెండు మూడేళ్లుగా ఈ రెండు విభాగాల్లో పోటీ పెరిగిపోవడంతో.. ఇప్పుడు ఎస్‌యూవీ కూపేతో జెన్ జెడ్‌తో పాటు యువ కస్టమర్లను ఆకట్టుకోవాలనేది కార్ల కంపెనీల కొత్త వ్యూహం.

### ఇప్పటికే లగ్జరీ కూపే కార్లున్నాయ్..

మెర్సిడెస్ బెంజ్, జాగ్వార్, ల్యాండ్‌రోవర్, పోర్షే, బీఎండబ్ల్యూ తదితర లగ్జరీ కార్ల దిగ్గజాలు ఇప్పటికే కూపే ఎస్‌యూవీలను మన మార్కెట్లో విక్రయిస్తున్నాయి. అయితే, వీటి లుక్కు, డిజైన్‌లాగే ధర కూడా 'టాప్'లేపేలా ఉంటుంది. ప్రస్తుతం దేశంలో అందుబాటులో ఉన్న ఎస్‌యూవీ కూపేల్లో బీఎండబ్ల్యూ ఎక్స్4 రేటే చాలా తక్కువ. ఎంతంటే జస్ట్ రూ. 96 లక్షలే! (ఎక్స్ షోరూమ్) అ'ధర'పోయింది కదూ! అందుకే అచ్చం అలాంటి డిజైన్‌లోనే హాట్ సెల్లింగ్ మిడ్-ఎస్‌యూవీ రేంజ్‌లోనే ఈ స్టయిలిష్ కూపేలను ప్రవేశపెట్టడం ద్వారా కస్టమర్లకు మరింత వైవిధ్యాన్ని అందించేందుకు వాహన కంపెనీలన్నీ క్యూ కడుతున్నాయి. గతేడాది మొత్తం కార్ల అమ్మకాల్లో 16 శాతం వాటా మిడ్-ఎస్‌యూవీలదే కావడం విశేషం!

### ఎస్‌యూవీ కూపే అంటే...

ప్రస్తుతం బాగా ప్రాచుర్యంలో ఉన్న ఎస్‌యూవీలన్నీ దాదాపు బాక్స్ ఆకారంలో రగ్గడ్ లుక్‌తోనే ఉంటున్నాయి. బలిష్టమైన బాడీ, అధిక గ్రౌండ్ క్లియరెన్స్, ఆఫ్‌రోడ్ సామర్థ్యం, ఎత్తుగా, స్పోర్ట్స్ లుక్ కూడా ఉండటంతో ఎస్‌యూవీలు మార్కెట్‌ను కొల్లగొడుతూనే ఉన్నాయి. కస్టమర్లకు హాట్ ఫేవరెట్‌గా మారాయి. అయితే, లగ్జరీ స్పోర్ట్స్ కూపే కార్లలోని స్లీక్ డిజైన్‌ను, ఎస్‌యూవీల్లోని రగ్గడ్ లుక్‌ను కలగలిపినవే ఈ కూపే ఎస్‌యూవీలు. దీనిలోని ప్రత్యేకత ఏంటంటే, ముందువైపు చూస్తే చాలా భారీగా ఎస్‌యూవీ స్టయిల్లోనే కనిపిస్తుంది. వెనక్కి వెళ్లే కొద్దీ రూఫ్‌లైన్ బాగా ఏటవాలుగా వంగి కూపే లుక్‌తో ఉంటుంది. ఇతర ఫీచర్లన్నీ ఎస్‌యూవీ మాదిరే ఉంటాయి. చాలావరకు లగ్జరీ కార్లలో ఇలాంటి డిజైన్‌ను మనం చూడొచ్చు. కస్టమర్లు సాధారణ బాక్స్ డిజైన్ కంటే స్పోర్ట్ లుక్‌తో ఉండే లైఫ్‌స్టయిల్ ఎస్‌యూవీలకే మొగ్గు చూపుతుండటంతో ఎస్‌యూవీ కూపే క్రాసోవర్‌లకు ఆదరణ పెరుగుతోంది. దీంతో లగ్జరీ, కాంపాక్ట్, సబ్‌కాంపాక్ట్ ఎస్‌యూవీలకు తోడుగా బడ్జెట్ ధరల్లో కూపే ఎస్‌యూవీ సెగ్మెంట్‌తో దుమ్మురేపేందుకు కంపెనీలు సై అంటున్నాయి.

## జగన్ కు ఆ ధైర్యం లేక చిన్నగా జారుకున్నారు, అంతేగా, బీజేపీ మంత్రి



**అమరావతి,:** వైసీపీ అధినేత వైయస్ జగన్ తిరుమల పర్యటన రద్దు చేసుకుని ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. తనను కావాలనే తిరుమలకు పంపించలేదని, తాను తిరుమల వెళ్లకుండా పోలీసులు నోటీసులు జారీ చేశారని, ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని మాజీ సీఎం జగన్ శుక్రవారం చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. జగన్ ఆరోపణలపై ఇప్పటికే కూటమి ప్రభుత్వంలోని మంత్రులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. జగన్ ఆరోపణలను టీడీపీ, జనసేన నాయకులు ఖండించారు. ఇప్పుడు జగన్ విషయంలో బీజేపీ ఎంట్రీ ఇచ్చింది. జగన్ కావాలనే తిరుమల పర్యటన రద్దు చేసుకొని కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. ధర్మవరంలో మీడియాతో మాట్లాడిన మంత్రి సత్య కుమార్ మాజీ సీఎం జగన్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుమలలో డిక్లరేషన్ పై సంతకం చేసే ధైర్యం లేక జగన్ తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. తిరుమలకు వెళ్లే ధైర్యం లేక మాపైన జగన్ ఆరోపణలు చేయడం సరికాదని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శ్రీవారి లడ్డు ప్రసాదంలో వినియోగించే నెయ్యి విషయంలో జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఆంధ్రప్రదేశ్ మంత్రి, బీజేపీ నాయకుడు సత్యకుమార్ ఆరోపించారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన బాబాయ్ వైవీ. సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్ అయ్యారని, ఆ తర్వాత జగన్ కు అత్యంత సన్నిహితుడు భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ అయ్యారని మంత్రి సత్యకుమార్ యాదవ్ గుర్తు చేశారు. ఆ సందర్భంలో వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన ఏవీ. ధర్మారెడ్డిని టీటీడీ ఈవోగా నియమించారని, ఆ సమయంలోనే శ్రీవారి లడ్డు తయారు చేయడానికి కల్తీ నెయ్యి ఉపయోగించారని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. మాజీ సీఎం జగన్, వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ఏవి ధర్మారెడ్డిని ఆ వెంకటేశ్వరస్వామి ఎట్టి పరిస్థితుల్లో క్షమించరని, త్వరలోనే ఆ దేవుడు వీళ్లకు సరైన శిక్ష విధిస్తారని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. కోట్లాదిమంది శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వాళ్ళు ఎవ్వరు కూడా శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి కేసు నుండి తప్పించుకోలేరని, అందరికీ సరైన శిక్ష పడుతుందని మంత్రి సత్యకుమార్ అన్నారు. జగన్, వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలపై ఇప్పటికే టీడీపీ, జనసేన నాయకులు కౌంటర్ ఇవ్వడంతో ఇప్పుడు బీజేపీ మంత్రి సత్యకుమార్ కూడా ఘాటుగా జగన్ కు కౌంటర్ ఇవ్వడంతో కథ రసవత్తరంగా మారుతుంది.

## నేపాల్‌లో వరదల బీభత్సం.. 39 మంది మృతి



ఖాఠ్‌మాండూ: నేపాల్ బీభత్సం సృష్టించాయి. నేపాల్‌లో గతకొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఎనిమిది జిల్లాల్లో దాదాపు 39మంది మరణించారు. సుమారు 11మంది గల్లంతైనట్లుగా అధికారులు పేర్కొంటున్నారు. ఆకస్మిక వరదలు పోటెత్తడంతో దేశంలోని అనేక ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయి. జనజీవనం స్తంభించింది. ఈ వరదలు మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని విపత్తు ప్రతిస్పందన అధికారులు హెచ్చరిస్తున్నారు. వరదలు పోటెత్తుతుండటంతో ఖాఠ్‌మాండూలో 9మంది, లలిత్‌పూర్‌లో 16 మంది, భక్తపూర్‌లో ఐదుగురు, కవ్రేపాలన్‌చౌక్‌లో ముగ్గురు, పంచతార్, ధన్‌కూటాలో ఇద్దరు, ఝాపా, ధాడింగ్‌లో ఒక్కొక్కరు చొప్పున మరణించినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. 226 ఇళ్లు పూర్తిగా నీటమునిగిపోయాయని, బాధిత ప్రాంతాల్లో దాదాపు 3,000 మంది భద్రతా సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని అధికారులు వెల్లడించారు. నేపాల్ సాయుధ పోలీసు దళానికి చెందిన 1,947 మంది భద్రతా సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు. వరద ప్రభావ ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి 23 రాఫ్టింగ్ బోట్లను సిద్ధం చేశారు. ఇప్పటి వరకు 760 మందిని రక్షించినట్లుగా వెల్లడించారు.

### బిహార్‌కు తీవ్ర వరద ముప్పు..

పొరుగు దేశం నేపాల్‌ను వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. కాగా ఈ ప్రభావం బిహార్‌పై పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ నుంచి కొన్ని నదులు బిహార్‌లోకి ప్రవహిస్తాయి. ఆ నదులకు వచ్చే ఆకస్మిక వరదలు రాష్ట్రంలోని పలు ప్రాంతాలను ముంచెత్తే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పశ్చిమ, తూర్పు చంపారన్, సీతామర్హి, షెయొహర్, ముజఫర్‌పూర్, గోపాల్‌గంజ్, సివాన్, సరన్, వైశాలి, పట్నా, జెహనాబాద్, మధుబని, భోజ్‌పూర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. ఆయా జిల్లాల యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కోసి, గండక్ నదులు ఉప్పొంగుతుండటంతో జలవనరుల శాఖ ఇప్పటికే వరద హెచ్చరికలు జారీ చేసింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా గండక్ నదిపై ఉన్న వాల్మీకినగర్ బ్యారేజీలో కొన్ని గేట్లను ఎత్తి 6.87 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు పేర్కొంది.

## ఇజ్రాయిల్ అంతటా "హై అలర్ట్"..
## హిజ్బుల్లా చీఫ్ మరణంతో మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తత..



హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా ఇజ్రాయిల్ వైమానిక దాడుల్లో మరణించినట్లు ఇజ్రాయిల్ ఆర్మీ ఈ రోజు చెప్పింది. బీరూట్‌లో జరిగిన దాడిలో అతను మరణించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే, నస్రల్లా మరణం తర్వాత ఇజ్రాయిల్ హై అలర్ట్‌లోకి వెళ్లింది. దేశవ్యాప్తంగా అప్రమత్తత ప్రకటించింది. ప్రజలు అలర్ట్‌గా ఉండాలని ఇజ్రాయిల్ మిలిటరీ శనివారం తెలిపింది. నస్రల్లా మరణం హిజ్బుల్లా చర్యల్ని మార్చడానికి కారణమవుతుందని ఇజ్రాయిల్ ఆర్మీ ఆశిస్తోంది. నస్రల్లాను చంపిన తర్వాత ఇజ్రాయిల్ ఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్ నదవ్ షోషాని మీడియా సమావేశంలో అన్నారు. అయితే, ఇరాన్ మద్దతు కలిగిన హిజ్బుల్లాను మరింత నాశనం చేయడానికి ఇంకా సమయం పడుతుందని ఆయన అన్నారు. ఒక ఏడాది కాలంలో హిజ్బుల్లా తమపై దాడులు చేయడాన్ని చూశానమని అన్నారు. ఇప్పటికే దేశంలోని చాలా ప్రాంతాలు హై అలర్ట్‌లో ఉన్నాయని చెప్పారు. ఈరోజు జరిగిన దాడిలో హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా హతమయ్యారని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ చెప్పడంతో దేశానికి ముప్పు కలిగించే ఎవరినైనా లక్ష్యంగా చేసుకుంటామని ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ ప్రతిజ్ఞ చేసింది. నస్రల్లాతో పాటు సదరన్ ఫ్రంట్ కమాండర్ అలీ కర్కీని కూడా చంపేశామని ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ ధ్రువీకరించినట్లు ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్,లో పోస్ట్ చేసింది. ఈ పరిణామాలతో మిడిల్ ఈస్ట్ అట్టుడుకుతోంది.

## ఇరాన్ హై అలర్ట్.. సురక్షిత ప్రాంతానికి సుప్రీమ్ లీడర్



టెహ్రాన్: పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది. లెబనాన్ సరిహద్దుల్లో హెజ్‌బొల్లా లక్ష్యంగా ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులతో హెజ్‌బొల్లాకు భారీ నష్టం సంభవిస్తోంది. దక్షిణ బీరుట్‌లోని హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై శుక్రవారం జరిపిన దాడుల్లో మిలటరీ గ్రూప్ అధిపతి హసన్ నస్రల్లా మరణించినట్లు తాజాగా ఇజ్రాయెల్ ఆర్మీ ధ్రువీకరించింది. అయితే నస్రల్లా మరణ వార్తలపై హెజ్‌బొల్లా కానీ, లెబనాన్ కానీ ఇంకా స్పందించలేదు. ఇదిలా ఉండగా దాడుల విషయంలో ఇజ్రాయెల్ సైన్యం దూకుడు ప్రదర్శిస్తున్న వేళ.. ఇరాన్ అప్రమత్తమైంది. తమ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని దేశంలోని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. ఆయనకు భద్రతా ఏర్పాట్లను కూడా పెంచినట్లు సమాచారం. ఈ మేరకు అంతర్జాకథనాలు పేర్కొన్నాయి. నస్రల్లాను అంతమొందించినట్లు తీయ మీడియా ఇజ్రాయెల్ ప్రకటించిన తర్వాత.. తదుపరి చర్యపై లెబనాన్, హెజ్‌బొల్లా, ఇతర ప్రాంతీయ గ్రూపులతో ఇరాన్ నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# అసందర్భ వ్యాఖ్యలు



బాలివుడ్ నటి, భారతీయ జనతాపార్టీ పార్లమెంట్ సభ్యురాలు కంగనా రనౌత్ ఇతరులమీద చేస్తున్న విమర్శల ప్రభావం ఏపాటిదో తెలియదు కానీ, తన దూకుడు వ్యాఖ్యలతో పార్టీకి మాత్రం నష్టం చేస్తున్నారు. రద్దయిన సాగుచట్టాలను తిరిగి తీసుకురావాలంటూ ఆమె చేసిన కొన్ని వరుస వ్యాఖ్యలమీద గురువారం హర్యానా బీజేపీ ప్రతినిధి విరుచుకుపడిన తీరు చూసినప్పుడు, ఈ హిమాచల్ ప్రదేశ్ మండీ ఎంపీ వ్యాఖ్యలతో హర్యానా రైతులకు బాగా మండిందని స్పష్టంగా అర్థమవుతుంది. హర్యానాని కాంగ్రెస్ వశం చేసుకోవడానికి మీరొక్కరు చాలు అని పార్టీ అభిమాన నెటిజన్లు ఆమెను వెంటాడుతున్నారు. పదిరోజుల్లో హర్యానాలో ఎన్నికలు ఉండగా ఆమె ఈ వ్యాఖ్యలతో ఏడాదిపాటు సాగిన సాగుచట్టాలవ్యతిరేక ఉద్యమాన్ని రైతులకు మళ్ళీ గుర్తుచేశారు. ఆ కాలంలో బీజేపీ పెద్దలంతా తమపట్ల ఎంత అమానుషంగా వ్యవహరించారో, ఎంతగా చులకనచేశారో రైతులకు గుర్తుకొచ్చి ఉంటుంది. మూడు వ్యవసాయచట్టాల విషయంలో పాలకుల అలనాటి కాఠిన్యానికి కంగన ఓ బలమైన ప్రతీక కనుక బీజేపీ ఇంతగా భయపడటం సహజం. గతంలో బీజేపీ అధినాయకులు సదరు చట్టాలపై వెలిబుచ్చిన అభిప్రాయాలకు, ఇప్పుడు ఆమె చేసిన వ్యాఖ్యలు భిన్నమైనవేమీ కావు. ఆర్థికంగా బలంగా ఉన్న కొన్ని రాష్ట్రాలకు చెందిన కొద్దిమంది రైతులు మాత్రమే ఈ మూడుచట్టాలను వ్యతిరేకిస్తున్నారని, దేశవ్యాప్త రైతుల ప్రయోజనాలను రైతుల ముసుగులో ఉన్న కొన్ని దుష్ట శక్తులు బలిపెడుతున్నాయని వారు అప్పట్లో వాదించారు. ఖలిస్తానీ తీవ్రవాదులు ఉద్యమంలో వచ్చిచేరారన్న విమర్శలు సైతం చేశారు. రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో మకాం వేసుకొని, ఎండకు ఎండుతూ వానకూ తడుస్తూ పోరాడుతూంటే సమస్త వ్యవస్థలూ సహాయ నిరాకరణ చేశాయి, విరుచుకుపడ్డాయి. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖింపూర్‌లో కేంద్రమంత్రి కుమారుడు రైతులమీదకు తన కారుపోనిచ్చి కొందరి ప్రాణాలు తీసిన ఘటన దేశాన్ని కుదిపేసింది. రైతుల నిరసనను కేంద్రపాలకులు తమపై తిరుగుబాటుగా, భావిస్తున్నారనేందుకు ఇటువంటి అనేక ఉదాహరణలు ఆ కాలంలో ఉన్నాయి. ఆ పోరాటాన్ని అణచివేసేందుకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలం కావడంతో, ముంచుకొస్తున్న పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల్లో ఓటమి భయంతో ఆ చట్టాలను రద్దుచేస్తున్నట్టుగా ప్రభుత్వం ప్రకటించింది. కేంద్రం వాటిని ఉపసంహరించుకున్నప్పటికీ, ఏడాదిపాటు సాగిన ఆ పోరాటాన్ని రైతులు గుర్తుంచుకుంటారు. ఆ కాలంలో నిరసనకారులను ఉగ్రవాదులుగా, దానిని ఖలిస్తానీ ఉద్యమంగా అభివర్ణించిన కంగనా రనౌత్ వంటివారిని మరీనూ. అప్పటి అవమానాలను ఎన్నేళ్ళయినా మరిచిపోరనడానికి ఈ ఏడాది జూన్‌లో కంగనమీద చండీగఢ్ విమానాశ్రయంలో ఒక సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ చేసిన దాడి ఓ ఉదాహరణ. సాగుచట్టాలకు వ్యతిరేకంగా రైతుల ఉద్యమం అలాగే కొనసాగితే భారత్‌లోనూ బంగ్లాదేశ్ తరహా పరిస్థితులు తలెత్తేవని కంగన మరో వ్యాఖ్యచేశారు. మళ్ళీ సాగుచట్టాల ఊసుతెచ్చి, పార్టీ ఒత్తిడిమేరకు వెనక్కుతీసుకొని, ఆమె క్షమాపణలు కోరుతూండవచ్చు, అది ఆమె వ్యక్తిగత అభిప్రాయమంటూ పార్టీ కూడా చేతులుదులుపుకొనే ప్రయత్నం చేస్తుండవచ్చు. కానీ, మూడోమారు అధికారంలోకి రావాలనుకుంటున్న బీజేపీకి జాట్లు ఇప్పటికే దూరమైనారని విశ్లేషణలు వెలువడుతున్నాయి. మహిళా మల్లయోధుల ఉద్యమం పట్ల కేంద్రప్రభుత్వ వైఖరి కూడా ఇందుకు దోహదం చేసింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కంగన వ్యాఖ్యల ప్రభావం ఏ మేరకు ఉంటుందన్నది వేరే విషయం. కానీ, గతంలో బీజేపీ ప్రతినిధి ఒకరు ఓ టీవీ చర్చలో మహమ్మద్ ప్రవక్తమీద దూకుడు వ్యాఖ్యలు చేసి దౌత్యసమస్యలు తెచ్చిపెట్టిన ఉదాహరణ కూడా ఉన్నది కనుక కంగనవంటివారిని కంట్రోల్‌లో ఉంచడం అందరికీ మంచిది.

# ప్రజాక్షేమమే పాలకుల పరమావధి




ఏ కాలంలోనైనా ప్రజలు పాలకుడిని బట్టే ఉంటారని మన ప్రాచీన రాజనీతి బోధిస్తున్నది. అందుకే పెద్దలు ''యథా రాజా తథా ప్రజా:'' అన్నారు. అంటే పాలకుడు ధర్మబద్ధంగా ఉంటే ప్రజలు కూడా ధార్మికంగా నడుచుకుంటారు. పాలకుడు అవినీతికి పాల్పడితే ప్రజలు కూడా వెధవ ఆలోచనలు చేస్తుంటారు. ప్రజలు ఎప్పుడూ పాలకుడిని గమనిస్తూనే ఉంటారు. అందుకే బాధ్యత కలిగిన పాలకుడు పాలు తాగుతున్న పిల్లి తనని ఎవరూ గమనించడం లేదనుకున్నట్లు ఉండకూడదన్నది పెద్దల మాటలోని ఆంతర్యం. అంతేకాదు కోట్లాది ప్రజల బాగోగులను పట్టించుకోవడానికి భగవంతుడే పాలకుడిలో ప్రవేశించి అధికార స్థానంలో ఉన్నట్లుగా పద్ధతి గల పాలకుడు భావిస్తూ ఉండాలి. భారతీయ ధర్మశాస్త్రాలు ''నా విష్ణు: పృథివీ పతి:'' అని చెప్పడంలోని ఉద్దేశం అదే. కోటానుకోట్ల ప్రజల సంక్షేమాన్ని గురించి ఆలోచించి వాళ్ళని ఆదుకునే శక్తి, బుద్ధి, అవకాశం, అధికారం అందరికీ అంత తేలిగ్గా లభించవు. లభించిందంటే, ఆ వ్యక్తిలో దైవాంశ ఉంటే తప్ప అది జరగదు. అది తెలియక తమోగుణం పేట్రేగి స్వార్థంతో రాక్షసాంశను ప్రదర్శించిన పాలకుడు అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజల సంపదను ఆస్తులను కాపాడకపోగా వాటిని దిగమింగటానికి ప్రయత్నిస్తాడు. అది చాలా దురదృష్టం. ప్రాచీన భారతీయ ధర్మ శాస్త్రాల్లోని ఆలోచన, తత్వం తెలిసి వాటి మీద అపారమైన భక్తి ప్రపత్తులు, విశ్వాసం కలిగిన వాళు భగవంతుడు కల్పించిన అధికార రూప అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చరిత్ర పురుషులుగా మిగిలిపోతారు. శ్రీకృష్ణదేవరాయల లాంటి వారిని ఇన్ని శతాబ్దాలు గడిచినా నేటికీ ప్రజలు మర్చిపోకుండా ఆయన పేరుతో ఉత్సవాలు జరుపుకోవడంలో ప్రధాన కారణం ఆయన తన అధికారాన్ని సద్వినియోగం చేసుకోవడమే. అలాకాకుండా అంది వచ్చిన అవకాశాన్ని దురహంకార, దుర్నీతులతో దుర్వినియోగం చేసుకున్నవాళ్లు నియంతలుగా, నికృష్టులుగా వర్తమాన, భావితరాల ఛీత్కారాలతో కాలగర్భంలో కలిసిపోతారు. అందుకే ఏ పాలకుడైనా ఏ కాలంలోనైనా అవలంబించవలసిన విధానం మొదటిదే. నాటి రాచరికపు వ్యవస్థలో ఉన్న రాజులు గానీ, నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న పాలకులు గాని ఎల్లవేళలా ప్రజా సంక్షేమాన్ని గురించి ఆలోచిస్తూ అభివృద్ధే పరమావధిగా ప్రజాభిప్రాయాన్ని మన్నించాలి తప్ప, అధికార మదంతో కళ్ళు కనిపించకుండా, ధృతరాష్ట్రుడిలా సంతాన వ్యామోహంలో పడి అన్ని అనర్థాలకు కారకులు కాకూడదు. నిస్వార్థంతో నిజాయితీగా ఉండి నిండు మనసుతో ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే దేవుళ్ళని నమ్మినవాళ్లని భావితరాలు ఎప్పటికీ మర్చిపోవు. ''యేన కే నాపి కార్యేణ సతాం హి లోక స్యారాధనం వ్రతం'' అని భవభూతి ఉత్తర రామ చరిత్రలో రాముడి నోట పలికిస్తాడు. సత్పురుషులైన వారు ఏదైనా ఒక మంచి పని చేసి ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలని దాని అర్థం. నాటి రాచరికపు వ్యవస్థలోనే ప్రజాస్వామ్య విలువలని అంతగా గుర్తించాడు రాముడు. అందుకే అందరూ రామరాజ్యం కావాలని కోరుకుంటారు. రాముడు లాంటి ధర్మ స్వరూపుడైన పాలకుడు ఏ కాలంలోనైనా, ఏ దేశంలోనైనా ఆదరింపబడతాడు. అందుకు కారణం వాల్మీకి చెప్పినట్లు రాముడు బుద్ధిమంతుడు, మృదుభాషి, పూర్వభాషి, మితభాషి, స్మితభాషి, ప్రసన్నవదనుడు, ప్రియంవదుడు, పరాక్రమశాలి, నిరహంకారి. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి లక్షణాలున్న పాలకుడు లభిస్తే ప్రజలు ఎంత అదృష్టవంతులో కదా! అలాగే పాలకుడు అవసరమని భావించినప్పుడు ప్రజాప్రయోజనాల దృష్ట్యా కఠినుడుగా వ్యవహరించాలి. కవి చౌడప్ప తన నీతి శతకంలో ''అధికారము మెత్తనైనా, అధికారి మెత్తనైనా ప్రజలు అసహ్యించుకుంటారు'' అని చెబుతాడు. అలాగే పాలకుడు, చట్టాలు కఠినంగా వ్యవహరించకపోతే పాలన కట్టు తప్పి దేశంలో అరాచకం తాండవిస్తుందని హెచ్చరిస్తాడు చాణక్యుడు. కాబట్టి మంచి వ్యవస్థలో పాలకుడు ప్రధాన పాత్రధారి. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం భగవంతుడే పాలకుడి రూపంలో ఉంటాడు. ఇది ముమ్మాటికీ నిజం. తల్లి, తండ్రి, గురువుల శిక్షణతో చిన్నతనం నుంచే మంచి ఆలోచన విధానంతో ఎదిగిన మనిషి సమాజంలో ఒక భాగంగా మారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. సమాజానికి అతీతంగా మనిషి బతకలేడు. సమాజంలో తానూ ఒక భాగస్వామి కాబట్టి ఎదుటివారి మనోభావాలను గౌరవిస్తూ ప్రాధాన్యతలను గుర్తించి ప్రేమ, శాంతి, కరుణ లాంటి సద్భావాలతో కూడిన ఒక హృదయంతో మనిషిని మనిషిగా గుర్తించాలి. కుల, మత, ప్రాంతాల కతీతంగా ఆప్యాయతానురాగాలను అందిస్తూ.. అందుకుంటూ సహజీవనం చేసిననాడు అంతకంటే సంతోషం, సౌఖ్యం మనిషికి మరొకటి ఉండదు. సంకుచిత భావాలతో ధిక్కార ధోరణి నవలంబించి సామాజిక స్థాయికి ఆర్థిక అసమానతలు, కుల, మత ప్రాంతాలను కొలమానంగా పరిగణించిన నాడు ఆత్మాభిమానం దెబ్బతిని ఎదుటి వర్గం ప్రజలు తిరుగుబాటు చేస్తారు. ప్రజలలో పరస్పర ప్రేమానురాగాలు, విశాల దృక్పథంతో పరిఢవిల్లిన నాడు శాంతి సామరస్యాలు సమాజంలో బలంగా నెలకొని కట్టు తప్పకుండా ఉంటాయి. విశేషమేమంటే సృష్టిలో ఏ జంతువూ కేవలం వినోదం కోసం సాటి జంతువును హింసించదు. ఆకలితో మాత్రమే ఆ పని చేస్తుంది. కడుపు నిండి కూడా మనిషి మాత్రమే ఎదుటి మనిషిని మానసికంగా, శారీరకంగా రకరకాల ఆలోచనలతో, అసమానతలతో హింసించి వినోదిస్తుంటాడు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన ఈ ఆధునిక సమాజంలో కూడా కొందరు పాశవిక ప్రవృత్తి కలిగి, ఆటవిక న్యాయాన్ని అవలంబించి సమాజంలో అశాంతికి, అల్లర్లకు కారణమవుతున్నారు. సమాజం పట్ల సరైన అవగాహన కలిగి మానవత్వంతో ఎదుటి మనిషిని గౌరవించిన నాడు ఏ సమస్యా ఉత్పన్నం కాదు. ప్రజాస్వామ్యరథం గాడి తప్పుతున్న వేళ తిరిగి దాన్ని సరైన బాటలో నడిపించేలా ప్రజల్ని, ప్రభుత్వాధినేతల్ని, కార్యనిర్వాహక సంస్థల్ని జాగృతం చేసి, కార్యోన్ముఖుల్ని చేయడంలో ప్రసార సాధనాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. పార్టీలకతీతంగా, నిష్పాక్షికంగా అక్షరాలు పత్రికల్లో కీలకపాత్ర వహించేలా పత్రికాధిపతులు, సంపాదకులు వ్యవహరించాలి. అలాగే ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు, పాలకులకు కనువిప్పు కలిగేలా ఉండాలి తప్ప, తాత్కాలిక స్వప్రయోజనాల కోసం శాశ్వత విలువలకు తిలోదకాలు ఇచ్చి, సంకుచిత ధోరణితో రాజకీయ పార్టీల మైకంలో పడి ఉన్నట్లయితే, వాటి విశ్వసనీయత కోల్పోవడమే కాక ప్రజాస్వామ్యం కూడా ప్రమాదంలో చిక్కుకుంటుంది. చివరికి పాలనావ్యవస్థలో దేశంలో అరాచకశక్తులు పెరిగి సామాజిక, రాజకీయ, ఆర్థిక వ్యవస్థలలో అస్తవ్యస్త పరిస్థితులు ఏర్పడి అందరికీ అనర్థకారకమవుతుంది. అన్ని రంగాల్లో విలువలు అన్న పదానికే తావు లేకుండా పోతుంది. కనుక దేశం, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా విలువలతో కూడిన సమాజాన్ని చూడాలనుకునే పత్రికలు లేదా ప్రసార సాధనాలు నిజాయితీతో, నిబద్ధతతో వ్యవహరించి తమ బాధ్యతను గుర్తించి ప్రజాస్వామ్యాన్ని పది కాలాలపాటు కాపాడటానికి ప్రయత్నించాలి. ఇలాంటి శుభపరిణామం దేశంలో ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాలలో రావడానికి ఎంతో దూరంలో లేదని ఆశిద్దాం.

# వంకర బుద్ధులు మారవా



ఏదో వంకర కులమతాల కుంపట్లు రాజేసే పనికి పాల్పడవద్దని సర్వోన్నత న్యాయస్థానం చెప్పిన హితవు కూడా ప్రభుత్వాల చెవికెక్కడంలేదు. ఇందుకు ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాల పోకడలే నిదర్శనం. కావడ్ యాత్ర సాగే పొడవునా ఆహారం, ఇతర తినుబండారాలు విక్రయించే వ్యాపారులు తమ పేర్లను తెలిపే బోర్డుల్ని ప్రదర్శించాలని ఉత్తరప్రదేశ్ పోలీసు విభాగం జారీ చేసిన హుకుంను మొన్న జూలైలో సుప్రీంకోర్టు నిలిపి వేయగా, దాన్ని వమ్ము చేస్తూ వేరే మార్గంలో అమలు చేయటానికి అక్కడి ప్రభుత్వం పూనుకోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. యూపీని చూసి మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లు సైతం వాతలు పెట్టుకున్నాయి. అవి కూడా బీజేపీ ప్రభుత్వాలే. కానీ ఈ మాదిరి ధోరణులకు వ్యతిరేకమని చెప్పే కాంగ్రెస్ నేతృత్వంలోని హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం సైతం ఈ ప్రయత్నమే చేయటం మరింత దిగ్భ్రాంతిని కలిగిస్తుంది. ఒక మంత్రి తెలిసీ తెలియక ఏదో అన్నారని కాంగ్రెస్ సంజాయిషీ చెబుతున్నా ఆత్మవిమర్శ చేసుకోవటం ఆ పార్టీ బాధ్యత. ఎవరూ కుల మతాలను ఎంచుకుని పుట్టరు. కానీ పుట్టకనుబట్టి వివక్ష ప్రదర్శించే దురాచారం మన దేశంలో రాజ్యాంగం నిషేధించినా కొనసాగుతూనేవుంది. దహనకాండకు దిగే వ్యక్తులను దుస్తుల్ని బట్టి పోల్చుకోవచ్చని అయిదేళ్లక్రితం ప్రధాని నరేంద్ర మోదీ అన్నప్పుడు దుమారం రేగింది. అప్పటికి పౌరసత్వ సవరణ చట్టంపై కొనసాగుతున్న ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన ఆ వ్యాఖ్యలు చేశారు. దుస్తులే కాదు... ఇంటిపేర్లూ, పేర్లూ, పేర్లచివరవుండే తోకలు, తినే తిండి కూడా సమ స్యాత్మకం కావటం వర్తమానంలో ఎక్కువైంది. దీన్నంతటినీ గమనించబట్టే యూపీ పోలీసుల ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిలిపివేసింది. ఇలాంటి ఉత్తర్వులిచ్చే అధికారం పోలీసు విభాగానికిఉండదని చెబుతూనే తోపుడు బండ్లు, ధాబాలు, హొటళ్ల యజమానులు స్వచ్ఛందంగా తమ పేర్లు ప్రదర్శించుకుంటే అభ్యంతరంలేదని, అయితే బలవంతంగా ఆ పని చేయించరాదని సుప్రీంకోర్టు అప్పట్లో తెలిపింది. ఇప్పుడు ఏకంగా ఆహార భద్రత, ప్రమాణాల చట్టం సవరణ మాటున యూపీ సర్కారు దాన్ని అమలుచేయడానికి పూనుకుంటున్నది. ఆహారంలో కల్తీ జరగకుండా, అపరిశుభ్రత లేకుండా చూడటం తన ఉద్దేశమంటున్నది. హిమాచల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి విక్రమాదిత్య సింగ్ సైతం ఆ బాణీనే వినిపిస్తున్నారు. రాష్ట్రంలో ఇటీవల మతఘర్షణలు చెలరేగటం వెనక ఆహారపదార్థాల విక్రయానికి సంబంధించి బలమైన చట్టం లేకపోవటమే కారణమని ఆయనకు అనిపించిందట! యూపీఏకు ఆవును చేరిస్తే అది ఎన్డీయే అవుతుందని చాన్నాళ్లక్రితం ఎవరో చమత్కరించారు. తమ చాపకిందకు నీళ్లు రాబోతున్నాయని చివరాఖరులో అర్థమయ్యాక హిందూ ఓటు బ్యాంకును కాపాడుకోవటానికి ఆనాటి యూపీఏ సర్కారు వేసిన అనేక పిల్లిమొగ్గలు చూశాకే అలాంటి వ్యాఖ్యా నాలు వినబడ్డాయి. ఆ మన స్తత్వం పార్టీలో ఇంకా సజీవంగా ఉండటంవల్లే విక్రమాదిత్యసింగ్ ఇలా అన్నారా లేక సీఎం రేసులో భంగపడి కేబినెట్ పదవితో సరిపెట్టుకోవటం జీర్ణించుకోలేక వివాదా స్పదంగా మాట్లాడారా అన్నది ఆ పార్టీ తేల్చుకోవాలి. ఆహార విక్రయ దుకాణాల దగ్గర యజ మానుల పేర్లుండాలన్న అంశంలో కమిటీ వేశామని, ఇంతకుమించి ముందుకుపోలేదని కాంగ్రెస్ ప్రతినిధి ఇస్తున్న వివరణ సందేహాలను తగ్గించకపోగా పెంచింది. పార్టీకంటూ ఒక సిద్ధాంతం, విధానం ఉందా లేదా? యూపీ నిర్ణయాన్ని నిర్ణయాన్ని పార్టీ వ్యతిరేకించినప్పుడు వేరే రాష్ట్రంలో ఆ పార్టీ ప్రభుత్వం సరిగ్గా అదే పనికి పూనుకోవటంలోని మతలబేమిటి? పేర్లు కాదు... వారి వారి గుర్తింపు కార్డులు ప్రదర్శించాలన్న ప్రతిపాదన వచ్చిందని మరో సంజాయిషీ. ఏమైతేనేం... మతంపేరిట విద్వేషాలు సృష్టించటమే అంతరార్థంగా కనబడుతోంది. దుకాణంలో విక్రయించే ఆహార పదార్థాలు పరిశుభ్రమైనవని, ప్రామాణికమైనవని విశ్వసిస్తేనే వాటిని జనం కొనుక్కుతింటారు. కానీ ఆ నమ్మకాన్ని వమ్ము చేయటమే మన దేశంలో కనిపిస్తుంది. ఈ విషయంలో అవసరమైన చట్టాలున్నాయి. ఆ నిబంధనలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకునే విభాగాలు ఉంటున్నాయి. కానీ వాటిని పకడ్బందీగా అమలు చేయటానికి సిద్ధపడని ప్రభుత్వాలు ఆ వంకన విభజన రాజకీయాలకు తెరతీస్తున్నాయి. ప్రత్యర్థులను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అలవికాని హామీలిచ్చి అధికారంలోకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అందరూ ఎంతో భక్తివిశ్వాసాలతో స్వీకరించే లడ్డూపై ఎలాంటి దుష్ప్రచారం చేసిందో దేశమంతా చూస్తూనే వుంది. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ తెలివితక్కువ చర్యను స్ఫూర్తిగా తీసుకున్నట్టు కనబడుతోంది. మనుషుల పేర్లనుబట్టి, వారి ఆహారపుటలవాట్లనుబట్టి వారి మతాలను తెలుసుకోవటం సులభ మవుతుందన్నది వాస్తవమే కావొచ్చు. కానీ వారు విక్రయించే పదార్థాలు సమస్తం కేవలం ఆ కారణంతో మంచివి, ప్రామాణికమైనవి లేదా అపరిశుభ్రమైనవి ఎలా అవుతాయో అనూహ్యం. విపరీత పోకడలున్నవారికి తప్ప ఇటువంటి ఆలోచనలు రావు. సొంతంగా ఎటూ ఉన్నతమైన ఆలోచనలు రావు. కనీసం రాజ్యాంగాన్ని అనుసరించి మాత్రమే పాలించాల్సినవారు సర్వోన్నత న్యాయస్థానం హితవు చెప్పాకైనా మారాలికదా! వ్యక్తులుగా వక్రమార్గాలు వెదుక్కోవటం మానవ స్వభావమని సరిపెట్టుకోవచ్చు. రాజ్యం అటువంటి పనులకు పూనుకుంటే అంతిమంగా అరాచకానికి దారితీస్తుంది. కనుక మతిమాలిన చేష్టలను ఇకనైనా మానుకోవాలి.